
# మండుటెండలో మంచుబొమ్మలు

'రఘ' సాయిరమేష్

ముద్దు ముచ్చట్లు ఎలా తీర్చుకోవాలో నేర్చుకుంది ఆ పూబోడి వెండీ పెళ్ళయిన రెండు మూడు నెలలకే. ఆ భారతీయుడి బలహీనత పూర్తిగా కనిపెట్టి బ్రతుకు బొంగరం తనకు నచ్చిన తీరులో త్రిప్పుకుంటూ

అడగగానే ఎంత డబ్బైనా ఖర్చు పెట్టి తన ముద్దుల మగువ మనసు మెప్పించటానికి షానెల్ సెంటు బుడ్లు దగ్గర నుంచి అతిఖరీదైన ఆఫ్రికన్ డైమండ్స్ వరకూ ఎన్నెన్నో కొనిపెడుతూ వైభోగాల్లో ముంచెత్తి మురిపాల యిల్లాలికి అరచేతిలో స్వర్గం సృష్టించి పెట్టారు శంకరరావుగారు

మూసిన గుప్పిటలో ఏముందో తెలుసుకోవాలని తాపత్రయ పడటంలో ఆశ్చర్యం వుండదేమో కాని,



విప్పిన గుప్పిలిలో గాలి తప్పించి ఏమీ లేదని తెలిసినప్పుడు ఆ మనిషికి కలిగే అనుభూతి, అవస్థ చెప్పలేనంత చిత్రంగా వుంటుంది మరి!

స్వేచ్ఛా జీవితంలో వెండీ నేర్చుకున్నది ఆ గుట్టు చప్పుడుకాని గుప్పిటి విద్య ఒక్కటే

ఆ మాటకి వస్తే ఆంగ్లేయ భామినులెందరో పుట్టుకలోంచి నేర్చుకునే అతి విలువైన విద్య అదొక్కటేనేమో?

ఆ చాతుర్యంతోనే ఎందరో శంకరరావుగారి లాంటి అమాయకుల్ని తమ అంద చందాలికీ, వినోద కాలక్షేపాలికీ బలిచేస్తున్నారు ఈ దొరసానులు. అని తెలియని అమాయక భారతీయులు పడమటి

దేశాల పైపై హంగులకీ ఆర్భాటాలకీ అరులు చాచటమన్నది శోచనీయమైన విషయమే మరి అత్యంత విలువైన భారతీయ సంస్కృతికీ, సంస్కా-రానికీ ఈ నవ నాగరికతా ప్రభావం ఓ గొడ్డలి పెట్టేమో?

శంకర్రావుగారిది స్వతహాగా భారతీయ తత్వం, ఓర్పు ఔదార్యం పెట్టి పుట్టిన మనిషే మరి కాని భారతీదేవి విషయంలో అంత తేలికగా ఎలా ప్రవర్తించ గలిగారో, వెండీ మోజులో అంత గాఢంగా ఎలా నాటుకో గలిగారో, అదంతా ఓ కనుకట్టులా అయిపోయింది

జీవితం అయోమయమే కావచ్చు, గాఢ నిద్రలోని గూఢ స్వప్నమే కావొచ్చు కాని మంచు తెరలు తొలగినప్పుడు మసక చీకట్లు మాయం కాక పోవు, మెలువ వచ్చినప్పుడు కల కరగకాపోదు

శంకరరావుగారు ఎప్పటిలా హాస్పిటల్‌కి వెళ్తున్నారు పూర్వంకంటే ఎక్కువగా ప్రైవేట్ ప్రాక్టీసు చేస్తున్నారు 'ఇదంతా ఎవరి కోసం' అన్న భ్రమ ఆయన మనసులో భ్రమించక పోలేదు?

సంపాదన మనిషికి సంజీవిని లాంటిది డబ్బు మీద విరక్తి ఏర్పడ్డ మనిషి మనిషి కాదు అతడో మహా ఋషి అయినా అవ్వాలి లేదా మతి చెడ్డ మనిషైనా అయి ఉండాలి శంకరరావుగారు యింకా ఆ రెండింటిలో ఏ స్థాయికీ చేరుకోలేదు మరి! చేరుకోటానికి వీలు లేకుండా మేనక, తిలోత్తమల్ని తలదన్నే ఆ దొరసాని భార్య వెండీ ఎప్పటి కప్పుడు తపో భంగం కలిగిస్తుంటే ఆయనకి మాత్రం రుచులు అభిరుచులు కలగకుండా వుంటాయా? విశ్వామిత్రుడికి పట్టిన అవస్తే శంకరరావుగారికి కూడా పట్టింది ఎక్కడో దూర తీరాల్లో ముక్కు మూసుకుని బ్రతుకుతున్నా వెన్ను పట్టి వదలకుండా!

మూడు నెలల తరువాత– ఓ రాత్రి– వళ్ళు కొరికే చలికి సుస్వాగతం పలుకుతున్న యింగ్లీషు వాతా-వరణానికి భయపడి, డబుల్ గ్లేజింగ్ కిటికీ అద్దాలు, యిన్సులేటెడ్ యింటి ద్వారాలు గట్టిగా బిగించి మూసి, వంట్లో వేడి చావకుండా వుండటానికి కల్తీలేని స్కాచ్ విస్కీ మెల్లగా పుచ్చుకుంటూ

## మంచుదిండల్లో మంచు బొమ్మలు

కూర్చున్న వేళ –

డార్లింగ్ నాకు ఈ నర్స్ జాబు చేయటం చాలా నామోషికగా వుంది. నువ్వు ఏమంటే అనుకొని నీ అంత పెద్ద సైకియాట్రిస్ట్‌కి ముద్దుల భార్యనై వుండి యింకా యిలా యూనిఫారమ్ వేసుకుని అందరిలా ఆర్డినరీగా బ్రతకడం ఏం బాగుంటుంది అయినా నీకుమాత్రం యిష్టమా చెప్పు స్వీట్ హార్ట్ ' అంది వెండీ చేరువకొచ్చి శంకరరావుగారి శిరోజాల్ని సున్నితంగా సవరిస్తూ

నో వాట్ అసహనంగా ఎదురు ప్రశ్న వేశారు పరధ్యాన్నంగా ఏదో ఆలోచిస్తున్న ఆ పెద్ద మనిషి

'మతిమరుపుతో పాటు నీకీ మధ్య తల తిక్క కూడా వుందనుకుంటాను "

తనలో తాను రోషంగా తిట్టుకుంటూ చివ్వునలేచి వెళ్ళి లాంజ్ బార్ తెరిచి మరో గ్లాసుడు మాల్ట్ విస్కీ పోసుకొని గడగడా మ్రింగింది వెండీ, తీరని కోపం చల్లారటానికి ఓ రెండు అయిసుముక్కలు వేసుకుని

శంకరరావుగారు తనకేమీ పట్టనట్టు విక్టోరియన్ సోఫా చెయిర్‌లో వూయల లూగుతూ చేతిలో వున్న రిమోట్ కంట్రోల్ మీటనొక్కి టి వి పెట్టుకున్నారు .

'ప్లీజ్ వైడోంట్ యు లిజన్ టు మి మైలవ్ '

మళ్ళీ దగ్గరకి వచ్చింది ఆ భ్రమరి బేరాలాడుతూ

'ఏమన్నావ్ '

టి వి లో అప్పుడే ప్రారంభమైన పనోరమా ప్రోగ్రామ్‌లో డేవిడ్ డింబిల్ బీ అనే వ్యాఖ్యాత వివరిస్తున్న లోకాభిరామాయణాన్ని దీక్షగా తిలకిస్తున్న శంకరరావుగారు పరాకుగా ప్రశ్నిం-చారు

'వుడ్ యు మైండ్ ' అంటూ విసురుగా రిమోట్ కంట్రోలు అందుకుని టి వి ఆపుచేసింది వెండీ

'ఏమిటి వెండీ ఈ పెంకితనం మరీ పసిపిల్లలా అవతల దేశాలన్నీ ఎలా తగులపడిపోతున్నాయో చూశావా వైడోంట్ యురిసన్ కమాన్ డార్లింగ్ ఎట్‌లీస్ట్ లెట్ మి వాచ్ యిట్ " చిరాకు, సముదాయింపు మిళితమైన మాటలతో మృదువుగా మందలిస్తూ, మెల్లగా భార్య చేతిలోంచి రిమోట్ కంట్రోల్ లాక్కుని టి వి స్క్రీన్ మీద చిత్రాలు తెప్పించుకుని చూశారు శంకరరావుగారు ఆత్రంగా

"ముందు మన యింటి సంగతి చూడు తరువాత లోకాన్ని వుద్ధరించొచ్చు , అది ఎప్పుడూ ఎక్కడో వుండే గొడవే కదా " రుసరుసలాడింది వెండీ

"అదికాదు మైడియర్ అవతల రష్యన్స్ పోలెండ్‌లో చాలా గొడవలు తెస్తున్నారట లిసన్ కేర్ ఫుల్లీ సోలిడార్టీ లీడర్ లెక్‌వొలింసాని అరెస్టు చేయించాడంట జనరల్ యార్‌శాస్కీ యు నో–వాట్ దట్ మీన్స్ ?"

"సమ్‌తింగ్ బ్లడీహెల్ హు కేర్స్ "

'కమాన్ డార్లింగ్ డోంట్ బిసిల్లీ అవతల ఇరాన్ ఇరాక్ దేశాలు కొట్లాడుకు ఛస్తున్నాయి కాట్లకుక్కల్లా ఇవతల లెబనన్‌లో క్రిస్టియన్స్‌కీ ముస్లిమ్స్‌కీ మధ్య కీచులాటలు కిరాతకాలు యింకో ప్రక్క పోలెండ్‌లో కమ్యూనిసమ్ కార్చిచ్చై దహిస్తోంది డెమాక్రసీని వేర్ డు వుయ్ గో నౌ ?"

'డోంట్ వర్రీ డార్లింగ్ వుయ్ కెన్ స్టిల్ లివ్ యిన్ యిండియా పీస్‌ఫుల్లీ కాంట్ వుయ్ ' ఫక్కున నవ్వింది విలాసిని వెండీ

ఆల్‌రైట్ ఆల్‌రైట్ "తప్పనిసరయ్యే ఓటమి నంగీకరించారు శంకరరావు గారు మరోసారి తన దొరసాని శ్రీమతికి శిరసు వంచి సెల్యూట్ పెడ్తూ

'ఇప్పుడు చెప్పు నీగొడవేమిటో " అన్నారు వెటకరిస్తూ

ఆ నీలవేణి నీలికళ్ళల్లో నిరసన నిలిచింది క్షణ-కాలం

"నాకీ వుద్యోగం చేయటం ఏమాత్రం యిష్టం లేదంటున్నాను

"ఐసీ ఏమిటో వున్నట్లుండి అంత విరక్తి ఆవుద్యోగం మీద "


"లిసన్ అయామ్ తింకింగ్ ఆఫ్ హేవింగ్ ఎఫేమిలీ " మనోహరి చెంపల్లో కెంపులు మెరిశాయి ఎప్పుడూ ఆడదానికి కలిగే ఓరకమైన బిడియ భావన ఆమె శృంగార నేత్రాల్లో దే బూచు


**గడువు పొడిగింపు**

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
1985 నవలలు, బుర్రకథల పోటీ

మిత్రులు, రచయిత (త్రు)ల కోరికపై నవలలు, బుర్రకథల పోటీ ల ముగింపు తేది 31-1-1985 నుండి 15-3-1985 వరకు పొడిగించడ మైనది.

వివరాలకు : మేనేజరు,
**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,**
చంద్రంబిల్డింగ్స్, విజయవాడ-520004

లాడింది, సగం నిండిన కుండలో తొణికిసలాడుతున్న నీళ్ళ పాలలా

యు మస్ట్ బి జోకింగ్ నమ్మలేక పోయారు శంకరరావుగారు

రియల్లీ ప్రామిస్' అంది వెండీ గోముగా, వాలు చూపులతో గేలంవేసి శంకిస్తున్న శంకరరావు గారి మనసును ఆకట్టుకుంటూ

ఆయన కళ్ళు విప్పారాయి ముఖం ప్రఫుల్లమయింది ఏదో తెలియని సంతాన వాత్సల్యం ఆయన నరనరాల్లో పొంగి పొరలింది

ఆర్ యు స్యూర్ అయినా నమ్మలేక రెట్టించారు శంకరరావు గారు

స్యూర్ డార్లింగ్ అయామ్ పోజిటివ్ చేతిలో చేయివేసి చెప్పినా నమ్మవా సంపూర్ణ యవ్వనం నింపిన సగటు బరువుతో, వదులైన లేత గులాబీరంగు గౌనులో వాహ్యాళి చేస్తోన్న వన్నెల్ని ఎరపెట్టి కట్టుకున్న వాడ్ని కట్టి పాడేసింది వెండీ, నెరిసీ నెరవని ఆయన చెంపల్ని మరొక్కసారి మృదువుగా నిమురుతూ

అయ్‌డు అయ్‌డు " నోట్లో నోట్లో గొణుక్కున్నారు శంకరరావుగారు

ప్రియురాలి పరువం మనసుని మత్తెక్కిస్తుంటే, పట్టుతప్పుతున్న వూహల్ని పగ్గాలేసి ఆపలేక వున్నట్టుండి ఆ వయ్యారిభామని వాటేసుకుని వుక్కిరి బిక్కిరి అయ్యాడు ఆ పెద్ద మనిషి, పిచ్చి పిచ్చిగా ఆ పూబోణి ముఖాన్ని ముద్దులతో ముంచేసి పండగ చేసుకుంటూ

ఆర్ యు సేటిస్ఫైడ్ వెండీ చూపుల్లో ఏదో తెలియని ఆనందం చిందులు త్రొక్కింది

'ఇంత మంచి వుద్దేశం నీకు కలుగుతుందని ఎప్పుడూ అనుకోలేదు సుమా"

తేరుకోకుండా నోరుజారారు శంకరరావుగారు

'ఏ ఎందుకని పదునుగా వినవచ్చాయి వెండీ పలుకులు

అదే వెండీ పెళ్ళయ్యి ఆరు నెలలయినా కాలేదు ఇంతలోనే పిల్లల గురించి ఆలోచిస్తామని ఎవరు కలకంటారు చెప్పు "

సంభాషణని స్వకీయం చేయటానికి ప్రయత్నించారు శంకరరావుగారు

'డోంట్ బి సిల్లీ రావ్ ఆ వుద్దేశమే లేకపోతే నిన్ను పెళ్ళి ఎందుకు చేసుకుంటాను చెప్పు నీ యిష్టం నీకు ఎంతమంది పిల్లలు కావాలో చెప్పు అందర్నీ కంటాను నీ అంత తెలివిగా నా అంత తెల్లగా పుడితేచాలు అయ్ విల్ బి మోర్ దేన్ హేపీ " అంది భావయుక్తంగా

బిత్తర పోయారు శంకరరావుగారు ఆమె ఆంతర్యం అర్ధంకాక

"నీ కోసం ఏం చేయమన్నా చేస్తానని, నీకు బాగా తెలుసుగా"

## మండుటెండల్లో మంచు బొమ్మలు

వెండీ మై డార్లింగ్

గుండెలు బరువెక్కించే గతం భారతీదేవి రూపంలో ఓ సారి కళ్ళ ముందు గిరగిరా తిరగటంతో ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి జరిగింది తలచుకుంటూ తపించలేక తనని తాను తమాయించుకోలేక సతమత మవుతూ చివరికి శ్రీమతి కౌగిలిలో శరణం, తీసుకున్నారు శంకరరావుగారు

వెండీకూడామారు మాట్లాడకుండా ముచ్చటగా యిమిడి పోయింది మగడి గుండెల్లో, మనసులో యింకేదో తలచుకుని మైమరచి పోతూ?

* * * *

నర్స్ వుద్యోగానికి రాజీనామా యిచ్చిన దగ్గర నుంచీ కాలక్షేపానికి ఎన్నెన్నో పనులు కల్పించుకోటం మొదలు పెట్టింది వెండీ ఎందరెందరో కొత్త స్నేహితుల్ని సృష్టించుకుంది యింటా బయటా ఆంధ్రుల కళ వుట్టిపడుతుండే భారతీ నిలయాన్ని తనకి నచ్చినట్టు తీర్చి దిద్దుకుని, కావలసినన్ని మార్పులు కూర్పులు చేయించి ఓ సుందరమైన యింగ్లీషు మేనర్ హౌస్‌గా మార్చేసింది వెండీ

తృళ్ళి పడుతున్న వయసుతో ఓ దొరసాని రాసి నివాళి యిస్తూ, కైపెక్కించే అందాలతో ఎప్పటి కప్పుడు కోరికలు తీరుస్తుంటే మనసుపడ్డ ఏ తెలుగు బిడ్డడు కాదని ఎదిరించి తన మనోహరి మనసు నొప్పించగలడు?

శంకరరావుగారు కూడా సుమారు అలాంటి అయోమయ పరిస్థితిలోనే చిక్కుకుని అవస్థపడ్డారు ఎందరో మగాళ్ళలా, యిల్లాలు బిగించిన శృంగార కళ్ళెంలో సుకుమారంగా యిరుక్కుని గ్రుడ్డిగా వురకలువేస్తూ!

పూర్వంలా ప్లాస్టిక్ తోరణాలు వ్రేలాడటంలేదు ఆ యింటి గుమ్మాలకి, వాటిస్థానే అతిఖరీదైన ఐ సి ఐ డ్యూలక్స్ రింగులు అలరారుతున్నాయి హరవిల్లులా

తెలుగుదేవుళ్ళ అపూర్వ చిత్రాలకి బదులు ఏవేవో పిచ్చి పిచ్చి పెయింటింగ్‌లు అజంతా శిల్పాలకిబదులు అర్ధంలేని యూరోపియన్ నగ్న శిలా విగ్రహాలు చోటు చేసుకున్నాయి ఆ యింటి గోడల నిండా, అయినా అభ్యంతరం చెప్పలేక పోయారు శంకరరావుగారు

మ్రొక్కుబడి కోసం దేవుళ్ళ పటాల్ని మేకులు కొట్టి వ్రేలాడ దీయటం వెర్రితనమే నిజంగా మనసులో మహేశ్వరుడి రూపం నిలుపుకుంటే చాలదా అని సమర్ధించుకోటం తప్పించి ఆయన చేయగలిగింది ఏమీ లేకపోయింది

అందుకే గుండెల్లో గుర్తుగా నిలిచి పోయిన నీలకంఠుడ్ని మర్చిపోలేక, శుప్రబాతం వేళ నునివెచ్చని హీటర్ నీళ్ళతో స్నానంచేసి, తూర్పు దిశ వెముక్కుని ఓ దణ్ణం పెట్టుకోటం అలవాటు చేసుకున్నారు ఆ అయిదారు నెలలకో?


ఉంగరాలు మార్చుకుని వివాహం చేసుకున్నాక ఒకరినొకరు తీసిపారేసుకుంటే ఏం మర్యాదాగా వుంటుంది లోకానికి భయపడి మోకరిల్లాల్సిన అవసరం లేకపోయినా, ఇంగ్లీష్ సంఘం చేయెత్తి చూపుతుందేమో అన్న సంకోశం ఏ కోశానా లేకపోయినా, తన, పరువు ప్రతిష్టలు దృష్టిలో పెట్టుకునైనా ఆలాసికని తను కాస్త లెక్క చెయ్యాలి గతంలో బారతి చూపించిన అనురాగం, ఒకరి మీద ఒకరికి చలిలో వెన్నలా పేరుకున్న అభిమానం, ఓ చిత్రానుభూతి మాత్రమే అనుకుని సర్ది పుచ్చుకోవాలంతే పరాయి దేశాల్లో వుంటూ పైగా పొరపడో త్వరపడో ఓ పరదేశస్థురాల్ని రెండో పెళ్ళాడి, యింకా సనాతన సాంప్రదాయాల్నే పట్టుకుని వ్రేలాడాతానంటే ఎలా వీలవుతుంది? జీవితంలో మనిషికి ఏదీ శాశ్వతం కాదు, అలాంటప్పుడు కులమతతత్వాలు అచార ఆర్భాటాలు మాత్రం ఈ తనువుని శాశ్వతంగా అంటిపెట్టుకుని ఎందుకు వుండిపోవాలి?–


ఇదీ శంకరరావుగారి సహృదయం చూపించిన సమయస్ఫూర్తి!

పిచ్చివాళ్ళ బుర్రలు మరమ్మతు చేసే అంత పెద్ద వైద్యుడు కూడా ఆకొత్త పద్ధతులికి అలవాటు పడలేక ఎనలేని అలజడికి గురి అయిన మాట నిజమే కాని మానసిక వేదనకి మంచి మందేమిటో ఆ సైకి యాట్రిస్ట్‌కి బాగా తెలుసు అందుకే తనకేమీ పట్టనట్టు ప్రవర్తించటం మొదలు పెట్టాడు ఆ పెద్దమనిషి ప్రతీ విషయం పట్టించుకుంటేనే మనిషికి ఆవేదన, ఆవేశం కలుగుతాయి ఏమీ పట్టించుకోనివాడికి ఏ బాధా వుండదు ఎలాంటి అనుభూతీ మిగలదు అలా అని ఎందుకూ పనికి రాకుండా బ్రతకటంలో కూడా అర్థం వుండదు మరి అందుకే కాబోలు 'ఆనందాన్ని మాత్రం అందుకో సుఖాన్ని మాత్రమే సొంతం చేసుకో ' అన్న వేదాంతం వల్లించటం మొదలు పెట్టింది ఏదో తెలియని చిక్కుల్లోపడి సతమతమవుతోన్న శంకరరావుగారి మెత్తని మనసు'

భార్య ఎంత విచ్చలవిడిగా తిరుగుతున్నా కాని పని ఏదో చేస్తోంది అన్న అపనమ్మకం ఏర్పడ్డా పెద్దగా వాపోలేదు ఆయన 'కట్టి పారేయటానికి అదేమీ కుక్కపిల్ల కాదుగా పోతేపోనీ ఎవరి ఖర్మకి ఎవరు కర్తలు' అని సర్దిపుచ్చుకుంటూ వచ్చారు అన్నాళ్ళూ ఎనలేని శాంతం వహిస్తూ

కొన్నాళ్ళకి–ఓ రాత్రి–మార్గరెట్‌నీ, డేవిస్‌నీ విందు భోజనానికి ఆహ్వానించారు శంకరరావుగారు స్నేహపూర్వకంగా అతిధులు రాగానే ఖరీదైన షెర్రీ ముందు అందించి కూర్చోపెట్టారు ఎప్పటిలా ఆదరంగా ఆహ్వానిస్తూ, ఆంగ్లేయ మర్యాదలు పాటిస్తూ ఇంటికి ఎవరు వచ్చినా అగ్గగ్గలాడే భాతీదేవి ఆ క్షణం అక్కడ లేకపోవటంవలన వచ్చిన




లోపమేమిటో వెంటనే పసికట్టింది మార్గరెట్ అరగంట దాటినా మేడ దిగి వెండీ క్రిందికి రాకపోవడంతో

"రావ్ నువ్వేమీ అనుకోకపోతే ఓ విషయం చెప్తాను" అంది మార్గరెట్ ఆఖరికి వుండబట్టలేక

ఓ ష్యూర్ ప్లీజ్ గో ఎహెడ్ మేగీ' అన్నారు గంభీరంగా గ్లాసులో బ్రాందీ పోసుకుని హుందాగా ఆస్వాధిస్తూ

టానిక్ నీళ్ళు కలిసి కాస్త చప్పబడ్డ గోర్డన్స్ జిన్‌తో జిహ్వకి రుచి చూపిస్తున్నాడు డేవిస్ ఓ మూలగా కూర్చుని టి వి లో వస్తున్న మోర్‌కంబ్ అండ్ వైజ్ కామెడీ షో చూస్తూ

"నువ్వేమంటే అనుకుని ఈయింట్లో ఓవిధమైన వెలితి కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది" శంకరరావుగారు చకితులయ్యారు అనుకొని ప్రస్తావనకి

"యునో వాట్ అయ్ మీన్ ఎప్పుడూ నవ్వుతూ అందరినీ నవ్వించే మన భారతి లేకపోవటంతో ఈయిల్లు ఎంత చిన్నబోయిందో తెలుసా"

ఆయన నోట మాట రాలేదు. శరీరం కంపించింది ఏదో చెప్పలేని కంగారుతో. ఎండా కాలపు మేఘాలు వెనుగాలికి తాళలేక వేగంగా కదులుతూ వానకి బదులు పిడుగులు కురిపించినట్లు శంకరరావుగారి గుండె దడదడా కొట్టుకుంది వెల్లువలా విజృంభిస్తోన్న వూహలతో వుక్కిరిబిక్కిరి అవుతూ

"సారీ రావ్. గతం గుర్తు చేసి నీ మనసు నొప్పించినట్లున్నాను." అంది మార్గరెట్ ఆయన అవతారం పసికట్టి

"నో మేగీ దట్సాల్‌రైట్" అన్నారు శంకరరావు వివర్ణమైన ముఖాన్ని ఓ వింత నవ్వుతో ప్రపుల్లం చేయటానికి ప్రయత్నిస్తూ

"భారతిలాంటి మంచి మనిషి మనకి దూరం కావటం విచారింపదగ్గ విషయం కాదంటావా చెప్పు" మార్గరెట్ అంతవరకూ ఎప్పుడూ అంత పెద్ద ఎత్తున ప్రసంగించలేదు. తమ యింటి విషయాల్లో. ఉన్నట్లుండి యిప్పుడు ఎందుకు అలా మాట్లాడుతుందో అర్థం కాలేదు ఆయనకి

"ఒకోసారి నాకూ అనిపిస్తుంటుంది సుమా భారతి విషయంలో మనందరం చాలా పొరపాటు చేశామేమో అని"

"డార్లింగ్ వుడ్ యు మైండ్ పాసింగ్ దట్ పీనట్ ట్రే టు మి ప్లీజ్" డేవిస్ అద్భుతగిలాడు వాళ్ళ సంభాషణ పట్టించుకోకుండా. మతెక్కించే మందు తగిలి తిమ్మిరెక్కుతోన్న నాలికకి వేరుశనగ పప్పులతో కాస్త తెలివి తెప్పిద్దామన్న ప్రయత్నంలో

"డోంట్ వర్రీ మేగీ నేను అందిస్తానులే నువ్వు కూర్చో" అంటూ ట్రే తీసుకు వెళ్ళి డేవిస్ ముందు వుంచారు శంకరరావు

థేంక్స్ రావ్ ఈ స్నేక్స్ ఏమిటో కాని చాలా రుచిగా వున్నాయిసుమా అనాడు డేవిస్

"వుయ్ కాల్ యిట్ హాట్ మిక్స్చర్

ఐసీ దేఆర్ వెరీ టేస్టీ అయ్‌లైక్ దెమ్" అంటూ మళ్ళీ టి వి సందడిలో మునిగిపోయాడు డేవిస్ వేరుశనగ పప్పులతోపాటు. కారంలేని యింగ్లాండ్ కారపు బూందీ కూడా కాస్త నోట్లో వేసుకుని నములుతూ

అప్పుడే అసలు విషయం నీకు తెలియజేసివుంటే యింత ఘోరం జరిగివుండేది కాదేమో అయ్ మస్ట్ కన్‌ఫెస్ ఈ దారుణానికి కొంతవరకూ నేనూ కారణమే మరి

మళ్ళీ మొదలుపెట్టింది మార్గరెట్

"అయ్ అండర్‌స్టేండ్ యువర్ ఫీలింగ్స్ మార్గరెట్ కాని ఏంచేయగలం చెప్పు .. అంతా జరిగిపోయాక"

అయ్‌నో రావ్ బట్‌స్టిల్ అయ్ ఫీల్ సోమచ్ గిల్టీ ఎబౌట్ యిట్ ఓవిధంగా భారతిని హత్య చేసినట్లే మనందరం" మార్గరెట్ కళ్ళు చెమ్మగిలాయి

"ప్లీజ్ మార్గరెట్ యిప్పుడు పశ్చాత్తాప పడి ప్రయోజనంలేదు భారతి అంత తలవంపులు తెచ్చే పనికి తలపెడుతుందని నేను కలలో కూడా అనుకోలేదు మరి ఏం చేస్తాం ఆమెకి భగవంతుడు అలాంటి బుద్ధిపుట్టించాడంతే నో బడీ కుడ్ హెల్ప్ చురుకుగా చూసింది మార్గరెట్ మాటల్లో పెట్టలేని మందలింపుతో ఎరుపెక్కాయి ఆమెకళ్ళు

'షల్ అయ్ టాప్ అప్ యువర్ గ్లాస్ అంటూ మాట మార్చి ఆమె సమాధానంకోసం ఎదురు చూడకుండా చేతిలో గ్లాసు తీసుకుని వెళ్ళారు బార్ వైపు. ముఖంచాటు చేసుకోటానికి

వోడ్కా లిమనేడ్‌లతో గ్లాసు నింపి. తెచ్చి యిచ్చారు రావ్ తాపీగా థేంక్స్ అయినా చెప్పకుండా క్రాస్ ఎక్జామినేషన్ ప్రారంభించింది మార్గరెట్.

'భారతికి బ్రదర్స్ వున్నారనుకుంటాను .

'ఆహా

వాళ్ళకి విషయాలు ఏమైనా తెలుసా '

'ఏవిషయాలు' శంకరరావుగారి ముఖంలో చిరాకు చిందులాడింది


"అదే రావ్ భారతి ఎలా చనిపోయిందో ఏమిటో వాళ్ళకి తెలియపరిస్తే మంచిదేమో" అంది మార్గరెట్ సందేహిస్తూ. కాని విషయంలో కలగజేసుకుంటున్నానేమో అన్న కలవరపాటు ఆమె కళ్ళల్లో కొట్టవచ్చినట్లు కనిపించింది

అంతవరకూ ఓర్పుగా కూర్చున్న శంకరరావుగారు. కోపాన్ని యింకేమాత్రం ఆపుకోలేక పోయారు

"ఒకరికి తెలిస్తే వచ్చే లాభం ఏమిటంట" కళ్ళెర్రజేశారు ఆయన మార్గరెట్ మౌనం వహించింది.

"అయ్ థింక్ వుయార్ డిస్కసింగ్ ఆల్ దిస్ అన్ నెసస్సరిలీ వాట్ డు యు సే" నిశితంగా చూశారు శంకరరావు. పదునైన మాటల్లో తన అభ్యంతరాన్ని తెలియజేయాలని ఆరాటపడుతూ.

"అయ్ నో రావ్ అయ్ హేవ్ నో రైట్ టు టాక్ ఎబౌట్ యువర్ ఎఫైర్స్ బట్ స్టిల్ భారతి నేను ఎంత బెస్ట్ ఫ్రెండ్స్‌మో నీకు తెలుసుగా. ఆ చనువుతో నే మాట్లాడుతున్నాను అంతేకాని నిన్నేదో నిలదీసి




## మనుషులుండాలో మంచు బొమ్మలు

అడుగుదామనికాదు నీ మీద ఏదో పెద్ద నేరం మోపి నిరూపిద్దామని అంతకంటేకాదు యుసి నిజం దాచి మీ వాళ్ళందరినీ నమ్మించటం చాలా తప్పేమో అనిపిస్తోంది నాకు అయ్ డోంట్ నో వాట్ యు ఏల్ ఎబౌట్ యిట్ తనని తాను శాంతపరుచు-కుంటూ ప్రసంగం పొడిగించింది మార్గరెట్

నిజం చెప్పి ఎక్కడో సుఖంగా బ్రతుకుతున్న-వాళ్ళని లేనిపోని మనస్తాపానికి గురి చేస్తే నీకూ నాకు ఏం వరుగుతుంది డు యు లైక్ హుమిలి-యేటింగ్ పీపుల్ ఆర్ వాట్ పౌరుషంతో పళ్ళు కొరికారు శంకరరావుగారు మర్యాదకి ఓ చిరు మందహాసం ముఖం మీద తెచ్చిపెట్టుకుంటూ

మార్గరెట్‌కి మాటలు కరువయ్యాయి క్షణకాలం

అవకాశం వదులుకోకుండా ఎదురు ప్రసంగం ప్రారంభించారు శంకరరావు, గంభీరంగా

'చూడు మార్గరెట్ భారతితో నీ స్నేహం ఎంత సున్నితమైందో ఆమె అంటే నీకు ఎంత అభిమానమో, అనురాగమో నాకు బాగా తెలుసు - నువ్వు ప్రత్యేకంగా గుర్తు చేయవలసిన పనిలేదు - బట్ యు ఆర్ ఫర్ గెటింగ్ సమ్‌థింగ్ సుమారు యిరవై సంవత్సరాలు భారతి నాభార్యగా నా ఆరాధ్యదేవతగా చలామణి అయిన వ్యక్తి

ప్లీజ్ రిమెంబర్ దట్ మైడియర్ ఆమె గురించి నీకంటే నాకు బాగా తెలుస్తుందని వేరే చెప్పక్కర్లేదనుకుంటాను బిసైడ్స్ దట్ భారతి చనిపోవాలని నేనెప్పుడూ కోరలేదు ఆ కోరికే నాకుంటే యిన్నాళ్ళూ ఆమెతో సంసారం చేసే వుండేవాణ్నికాదు అయ్ ఎడోర్డ్ హెర్ ఆల్ మై లైఫ్ బట్ యు సి మేగీ లైఫ్ ఈజ్ నాట్ యిన్‌హేండ్స్ అది ఎక్కడో ఎవరూ చూడలేని చోట దాగుంటుంది దాన్ని పదిలంగా కాపాడుకోడం - జీవితాన్ని సుఖమయం చేసుకోటం అన్నది ఎవరికి వారు చూసుకోవల్సిందే ఎవరో వచ్చి వుద్ధ-రిస్తారని వూహించుకోటం శుద్ధ అవివేకం జీవితం మీద విరక్తి పుట్టిన మనిషికీ, బెంగపడ్డ మనసుకీ ఏదో మందు యిచ్చి వుత్తేజపరచటానికి ప్రయ-త్నించటం వృత్తి రీత్యా నేను చేసే పనే కావచ్చు కాని మనిషిని శాశ్వతంగా మభ్యపెట్టలేను పోయే ప్రాణాన్ని పగ్గాలేసి ఆపనూలేను యునో వాట్ అయ్ మీన్. అంతేకాదు బంధువైనా సరే భార్యైనా సరే చాటుమాటుగా చావు కోరి తెచ్చుకునే మనుషులంటే నాకు వళ్ళుమంట ఆత్మహత్య చేసు-కున్న మనుషుల్ని మీద జాలి తలచటం నీకు చేతనైన పనేమో కాని నాకుమాత్రం ఆ పేరు చెప్తే పరమ రోత పుడుతుంది సో డోంట్ వర్రీ ఎబౌట్ మై బిలవ్డ్ వైఫ్ యు సి అయ్ విల్ ఎప్రిషియేట్ యువర్ కన్సర్న్ బట్ ఫర్ గాడ్ సేక్ డోంట్ షో టూమచ్ సింపతీ ఫర్ హెర్ అయ్ హేట్ దట్ ఏటిట్యూడ్

శంకర రావు గారు తుది పలుకుల్ని కాస్త బిగ్గరగా శలవివ్వడంతో దూరంగా కూర్చుని టి వి చూస్తున్న డేవిస్ కాలక్షేప భగమయ్యింది

వాట్ డిడ్ యు సే అంటూ వాళ్ళవైపు చూశాడు డేవిస్ ఆసక్తిగా

నథింగ్ డార్లింగ్ యు ప్లీజ్ కేరీ ఆన్ భర్తని సముదాయించింది మార్గరెట్ మెల్లగా నవ్వుతూ

అయామ్ సారీ మేగీ అయ్ డోంట్ మీన్ టు బి రూడ్ క్షమార్పణ చెప్పుకున్నారు శంకరరావుగారు, కంఠంలో కాఠిన్యత కలిగించుకుంటూ

అయ్ నో యవర్ ఫీలింగ్స్ రావ్. ఏవేవో అడిగి నిన్ను విసిగించటం నావుద్దేశ్యం కూడా కాదు ప్లీజ్ ఫర్ గెట్ యిట్ చీర్స్ అంటూ గ్లాసులో అమృతం పైకెత్తి చూపించింది. మత్తులో మాధుర్యం చవిచూడమని పురికొలుపుతూ ఓ స్మైల్ అంటూ తనని తాను అదుపులో పెట్టుకుని "చీర్స్ అన్నారు శంకరరావు గ్లాసులు ఢీకొట్టించి గ్లాసుడు మత్తు గుండెల్లో దింపుకున్నారు, ఆదుర్దాగా నెపోలియన్ బ్రాందీ ఆస్వాదిస్తూ

**(ఇంకా ఉంది)**

## పెద్దకథ

# మండుటెండలో మంచుబొమ్మలు

## సాయి రమేష్ (రాధ)

(గత సంచిక తరువాయి)

అంతలో దిగింది అందాల వెండీ అపరంజి బొమ్మలా అలంకరించుకుని

నీలిరంగు ఈవినింగు డ్రస్‌కి సరిపోయేటట్లు అదే రంగు హైహీల్స్ పాదుకలు ధరించింది నీలి రంగు గోళ్ళకి పూసుకుని, మేలి ముత్యాల హారం మెడలో వేసుకుని ముస్తాబయ్యింది సువాసన వెదజల్లే అతి ఖరీదైన నీనారిసి పెర్‌ఫ్యూమ్ వళ్ళంతా పులుముకుని వచ్చిందేమో గుప్పింది గదంతా ఘాటైన సెంట్ వాసనతో

వెల్ వెల్ వెల్, దేర్ యు ఆర్, ది హోస్టు ఆఫ్ హానర్ అంటూ కుర్చీలోంచి లేచి హుషారుగా పలకరించాడు డేవిస్ మత్తులో మరింత మైమరుస్తూ

మార్గరెట్ చూపుల్లో చెలరేగుతున్న చులకనత్వాన్ని గుర్తించే స్థితిలో లేరు ఎవరూ నవ్వు తెచ్చి పెట్టుకుని నైస్ టు సియు డియర్ అంది మార్గరెట్ కూర్చున్నచోటు నుంచి కదలకుండా చేయి అందించి కరచాలనం చేస్తూ

వెండీ కూడా వయ్యారంగా విరియబోసుకున్న వెంట్రుకల్ని విలాసంగా విదిలిస్తూ థేంక్యూ అంది దెప్పి పొడుపుగా

డేవిస్ దగ్గరికి వచ్చి ఆ చెంగులువ చేయి అందుకుని సుతారంగా ముద్దాడి హౌ డుయు డు వెండీ అన్నాడు ఆప్యాయంగా

ఫైన్ హౌ ఆర్ యు ' అంటూ కాస్సేపు కదలకుండా, అందుకున్న చేతిని వదలకుండా నిలబడింది వెండీ, హొయలొలికిస్తూ

రావుగారి ముఖంలో రంగులు మారటం గమనించక పోలేదు మార్గరెట్

వెల్ వెండీ వైడోంట్ యు సిట్ హియర్ అంది భర్త నుంచి ఆ మనసులు దోచే మనోహరిని వేరు చేయటానికి ప్రయత్నిస్తూ

ఎస్ అఫ్ కోర్స్ ప్లీజ్ బి సీటెడ్ డెవిస్ చూపులు త్రిప్పకుండా, చాతీ పై బాగంలోంచి తొంగి చూస్తోన్న ఎత్తైయిన అలివేణి అందాన్ని కోరిక తీరా గ్రోలాడు కళ్ళతో రావ్ నీ అందాల భార్యకి మదురమైన షెర్రీ తెచ్చి పెట్టకూడదూ అన్నాడు ఆఖరికి సందర్భపూర్వకంగా తనను తాను సంబాళించుకుంటూ

తప్పకుండా అంటూ లేచి 'టెల్ మి స్వీట్ హార్ట్ షెర్రీ తెమ్మంటావా లేక యింకేమైనా పుచ్చుకుంటావా అని అడిగారు శంకరరావుగారు కాస్త వ్యంగ్యంగా

'యూజ్ యల్ డియర్ నీకు తెలుసుగా నేనేం తీసుకుంటానో!' అంది దర్పంగా, ఆడంబరంగా తన దుస్తులు సర్దుకుంటూ

కోపం పట్టలేక గ్లాసులో కాస్త బకార్డీ ఎక్కువ పోసి, కావాలనే కోకో తక్కువ వేసి అందించాడు శంకరరావు

సొగ్గాకొంచం స్వీకరించి- డార్లింగ్ ఈ మధ్య నీ డ్రింక్‌లో కాస్త కల్తీ వస్తున్నట్లుందే ఈజ్ దిస్ ఓల్డ్ ఏజ్ ఆర్ వాట్ అంది వెటకరించి నవ్వుతూ భర్తవైపు తీక్షణంగా చూస్తూ

వెల వెలపోయారు రావుగారు తప్పు చేసినట్లు తల దించుకుంటూ

యు సిట్ డౌన్ రావ్ ఇప్పుడు నా వంతు అయ్ విల్ ఫెచ్ హెర్ సమ్ కోకో డేవిస్ అడ్డు తగిలాడు, సోఫాలోంచి లేస్తూ

మనిషికి కాస్త వ్యాయామం ఎంతో అవసరం మరి కాలు కదపకుండా కూర్చుంటే వళ్ళు బలవటమే కాదు ఆయుషు కూడా తరుగుతుంది అన్నాడు డేవిస్ యిల్లాలి వైపు యింపుగా చూసి చిన్న చలోక్తి విసురుతూ

వళ్ళు ఎంత బలిసినా వంగి పని చేసుకోగలిగితే చాలు మాట విసిరింది మార్గరెట్

చూశావా రావ్ ఇదీ వరస మంచికెళ్ళితే చెడు ఎదురయ్యిందంటారు యిందుకేనేమో ఫక్కున నవ్వాడు డేవిస్

అయినా అందరి ముఖాల్లో ఏదో తెలియని నిరుత్సాహం తాండవించింది ఆ క్షణం

యు లుక్ మార్వలెస్ అన్నాడు డేవిస్ వుండబట్టలేక, ముఖంలో ముఖం పెట్టి ముద్దుగా చూస్తూ గ్లాసు అందుకుని దేంక్యూ అంది వెండీ ముసి ముసి నవ్వులు నవ్వుతూ

నాకు ఈ లైట్ బ్లూకలర్ అంటే చాలా యిష్టం కాని మేగీకి మాత్రం మెరూన్ రెడ్ అంటే ప్రీతి ఏం చేస్తాం ఎవరి రుచులు వాళ్ళవి

రంగులు రుచులూ ముందే చెప్పి వుంటే పెళ్ళి పోస్ట్ పోన్ చేయించి వుండేదాన్నిగా మాట విరిచింది మార్గరెట్, యిరువురి చేష్టలు చెరో కంటితో కనిపెడూ

ఎందుకంత కోపం డార్లింగ్ నీ అబిరుచులేమిటో నేను అవగాహన చేసుకోకపోతే అప్పుడు అలాగే అనుకోవచ్చు ఏజ్ ఎ మేటర్ ఆఫ్ ఫేక్ట్ మేగీని కలిసిన మరు క్షణమే నాకు రెడ్ కలర్ మీద రుచి ఏర్పడింది అన్నాడు డేవిస్ బార్య మీద విధేయత బహిరంగం చేస్తూ

ఆ ముక్క చెప్పకపోతే రాత్రికి ఆ దొరసాని ఎంత రాద్ధాంతం చేస్తుందో ఆ భార్యా విధేయుడికి బాగా తెలుసు

మీకు తేలీదేమో కాని రావ్‌కి మాత్రం లైట్ బ్లూ అంటే ఎంత యిష్టమో చెప్పలేను డోంట్ యు ఎగ్రీ డార్లింగ్ ' అంది వెండీ మాట మార్చి, మౌనంగా కూర్చుని ఏదో జపిస్తున్న శంకరరావుగారిని మాటల్లో పెట్టటానికి ప్రయత్నిస్తూ అఫ్ కోర్స్ అయ్ డు అన్నాడు ఆ పెద్ద మనిషి అన్యమనస్కంగా చూపుల్లో సింగారం నింపుకుని దర్పంగా చూసింది శ్రోతలవైపు 'చూశారా నా మగడు నా అడుగు జాడల్లో- ఎంత ఒబ్బిడిగా నడుస్తాడో అన్న అర్థం స్పురించేటట్లు

రావుగారు మాత్రం ఏమీ పట్టించుకోకుండా, తన గ్లాసులో తొణికిసలాడ్తోన్న జంజరేల్ కలిసిన కల్తీ బ్రాందీలో, మునిగి తేలుతోన్న ఆహ్లాదాన్ని త్రవ్వుకొని సొంతం చేసుకోవాలని ఆరాట పడుతున్నారు, గటగడా గుటకలు మ్రింగుతూ

రెండు రోజుల క్రితం అనుకుంటాను నిన్ను సిటీ సెంటర్‌లో చూసినట్లు గుర్తు చాలా షాపింగ్ చేసినట్లున్నావ్

అడగాలా వద్దా అని అప్పటివరకూ సతమతమవుతున్న మార్గరెట్ వుక్రోషం పట్టలేక ఆఖరికి అడిగింది అపురూపమైన ఓ చిరు నవ్వు అడ్డు పెట్టుకుని మర్యాదగా మాటలు తేల్చేస్తూ

సిటిసెంటర్‌లోనా అదెప్పుడబ్బా

మాటల్లో తడబాటు కదలికలో కంగారు దాచుకోలేకపోయింది వెండీ

పొలమారినట్లు గొంతు సవరించుకుంటూ బ్లెస్ మీ అంటూ తనని తాను దీవించుకుంది అందరూ

తన వైపే ఆశ్చర్యంగా చూడటంతో

తర్సడే ఆఫ్టర్ నూన్ రెండు మూడు ప్రాంతంలో మార్క్స్ అండ్ స్పెన్సర్ ముందు నుంచి కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నావు నీ ప్రక్కన ఎవరో వుంటే ముందు రావేనేమో అనుకున్నాను అంది మార్గరెట్ మధ్యస్థంగా మాటలు ఆపేస్తూ

ఓ అదా పార్టీకి డ్రింకులు కొందామని వెళ్లాను మీరు వస్తున్నారని చెప్పాడు రావ్ ఈ యింట్లో అన్నీ చూసుకోవలిసింది నేనేగా మరి

మార్గరెట్ మౌనం వహించింది ఏ ప్రశ్న వేసి ఆ ప్రసక్తి కొనసాగించాలో అర్ధం కాక తీగ లాగితే డొంకంతా కదుల్తుందని భ్రమపడిందే కాని పట్టిన తీగకి ఎన్ని ముళ్ళు వున్నాయో గుర్తించలేదుపాపం ఆ దొరసాని

వాళ్ళ సంభాషణ పట్టించుకోకుండా అప్పుడే ప్రారంభమైన బి బి సి నైన్ ఓ క్లాక్ న్యూస్‌లో

అదే మొన్న నీతో చూసిన మనిషి ఎవరో గుర్తు పట్టలేకపోలేను

అందరూ మనకు తెలియాలి అని ఏమీ లేదుగా దెబ్బ తీసింది వెండీ

'అఫ్ కోర్స్ అఫ్ కోర్స్

అయినా అడిగావు కాబట్టి చెప్తున్నాను నాతో ఆ రోజు కారులో వున్న వ్యక్తి నాకజిన్ అంది ఎత్తి పొడుస్తూ

శంకరరావుగారు చురుకుగా ఓ చూపు విసిరారు శ్రీమతివైపు


మార్గరెట్ రావుగారి వైపు చూసింది ప్రశ్నార్ధకంగా 'నీకోమలాంగి కజిన్ ఎవరో నీకు తెలుసా అన్నట్టు

శంకరరావుగారి చూపుల్లో సినిమా రీళ్ళు తిరుగుతున్నాయి అప్పటికే

యింటికి తీసుకురాలేదే పాపం అన్నారు కలగజేసుకుంటూ

తన పని పూర్తయినట్టు సోఫాలో వెనక్కి వాలి కూర్చుంది మార్గరెట్, సుఖంగా

అయ్ డిడ్ యిన్వైట్ హిమ్ బట్ హి వజ్ రేదర్ బిజీ యు సి కంప్యూటర్ యింజనీర్ జాబుకి



నిమగ్నమయ్యారు మగాళ్ళు యిద్దరూ

ఇంతకీ ఆ రోజు కారులో, నీతో ప్రయాణం చేస్తుంది ఎవరంట "

మళ్ళీ మొదలు పెట్టింది మార్గరెట్ అందరికీ వినిపించేలా ఆసక్తిగా ప్రశ్నిస్తూ వులిక్కి పడడం వెండీ వంతు అయ్యింది- ఎవరి గురించి నువ్వు మాట్లాడుతుంది ఎదురు ప్రశ్న వేసింది వికారంగా నవ్వుతూ

బ్రైటన్‌లోనే వుంటున్నాడా మీ కజిన్' కావాలనే కధ నడిపించింది మార్గరెట్ మాటలు వత్తి పలుకుతూ

లేదు కోల్చెస్టర్ నుంచి వచ్చాడు" పొడి పొడి మాటలు పదునుగా వచ్చాయి వెండీ నోటి నుంచి.



ఏదో పెద్ద ఫర్మ్ వాళ్ళు యింటర్వ్యూకి పిలిస్తే వచ్చాడు ఇంటికి వచ్చే టైమ్ లేదని ఫోన్ చేస్తే నేనే స్టేషన్‌కి వెళ్ళి కలుసుకున్నాను ఎంతైనా ఫస్ట్ కజిన్ కదా కనీసం వూరైనా చూపించకపోతే బాగుండదని అలా సిటీ సెంటర్‌కి తీసుకు వెళ్లాను దట్సాల్ డార్లింగ్ తేలికగా తీసి పారేసింది వెండీ, ఎర్రని పెదవుల మధ్య వేడి చిరునవ్వు సంధిస్తూ

శంకరరావుగారు సద్దుమణిగారు

వెండీకి అంతరంగంలో ఎనలేని ఆగ్రహం పుట్టుకొచ్చింది, మార్గరెట్ తీసుకున్న చొరవకి మర్యాద అడ్డు వచ్చి వూరుకుందేగాని, లేకపోతే ఓ ఆట

ఆడించి వుండేదీ ఆ ధొరసానిని. ఏదో మిషగా పెట్టుకుని

అతి పసందైన యింగ్లీష్ రోస్ట్ చికెన్‌తో ప్రారంభించి అ తియ్యని ఆంధ్రుల రవ్వ లడ్డులతో పూర్తయ్యేట్లు ఏర్పాటు చేయించారు శంకరరావు, ఆ విందు భోజనాన్ని

టేబిల్ దగ్గర కూర్చుంటూ మరోసారి వెండీని కవ్వించింది మార్గరెట్

బారతి చేసినట్లే వున్నాయే వంటకాలన్నీ రావ్ నేర్పుతున్నాడా రెసిపీలన్నీ

నీకు తెలీదేమో కాని వంట పనులంటే నాకు-వళ్ళు మంట మరి

చాచి కొట్టినట్లు సమాధానం చెప్పింది. వెండీ మొండిగా

మూతి ముడుచుకుంది మార్గరెట్. ఎత్తిపొడుపుకి తట్టుకోలేక

భోజనాల దగ్గర అందరినీ అడిగి అడిగి వడ్డిస్తూ, అందమైన గాబ్లెట్స్‌లో రుచికరమైన జర్మన్ వైన్ పోసి అందించాడు శంకరరావు, అతిధుల ప్రీత్యర్థం వినసొంపైనా షేడోస్ సంగీతం వినిపిస్తూ

బైది వే వెండీ రిజైన్ చేసినట్లుంది ఏమిటి సంగతి అని అడిగాడు డేవిస్ అప్పుడే గుర్తుకు వచ్చినట్లు

అఫ్ కోర్స్ షి డిడ్ భార్య వైపు చూచారు రావుగారు చిన్నగా నవ్వుతూ

యు సి రావ్ అండ్ అయ్ హేవ్ డిసైడెడ్ టు హేవ్ చిల్డ్రన్ అంది వెండి ముగ్ధంగా నవ్వుతూ

స్ప్లెన్‌డిడ్ ఐడియా డేవిస్ పొగిడాడు

రావ్‌కి పిల్లలంటే చాలా ప్రీతి మరి కట్టుకున్న మగాడి కోరిక తీర్చటం కోసం సొంత సుఖాలు కొన్నైనా త్యాగం చేయకపోతే ఎలా చెప్పండి అందుకే ఆ పురిటి నొప్పిలేవో పడటానికే నిర్ణయించుకున్నాను ' అంది వెండీ రీవిగా రంగులు పూసుకున్న కనురెప్పల్ని రమ్యంగా రెప రెపలాడిస్తూ

మార్గరెట్ విస్తుపోయి వింటోంది వుదాంతమంతా

గడిచిందంతా గుణిస్తూ కూర్చోటానికి నేనూ, రావూ నూరేళ్ళు బ్రతకగలమో లేదో ఎవరికి తెలుసు సొంత సంతానం అంటూ వుంటే కనీసం వాళ్ళైనా ఎంజాయ్ చేస్తారు ఏమంటారు వేదాంతం వల్లించింది వెండీ

ఏం చెప్పావ్ వెండీ అఫ్ కోర్స్ అయ్ ఎగ్రీ విత్ యు వోంట్ యు డార్లింగ్ . కావాలనే భార్యని వుసికొల్పాడు డేవిస్

శంకరరావు మాత్రం అందరి వూసులూ ఆలకిస్తూ, ఓ గ్రుక్కెడు వైన్‌తో పొడారిన గొంతుకలో అడ్డు పడ్డ ఫ్రైడ్ రైస్‌ని దిగమ్రింగటానికి ప్రయత్నిస్తున్నారు

ఓ స్యూర్ వై నాట్ ఎవరైనా పిల్లా పాపలతో చల్లగా వుండాలని కోరుకుంటారే కాని ఆలు మగల్ని విడదీయాలని ఆశించరుగా


# మార్చి భారతి

* మాదిరాజు రంగారావు
* జె. బాపురెడ్డి
* ఎస్. గంగప్ప
* బలివాడ కాంతారావు
* తంగిరాల వెంకటసుబ్బారావు
* కొర్లపాటి శ్రీరామమూర్తి

ఇంకా ఇతరుల రచనలతో

చక్కటి ముఖచిత్రంతో

వెలువడుతుంది !


ఎవరిని వుద్దేశించి మార్గరెట్ ఆ మాటలందో మిగతా ముగ్గురికీ బాగా తెలుసు

"పిల్లలు పుట్టారని తెలిస్తే పాపం భారతి కూడా నీలాగే కాస్త ప్రయత్నించి వుండేదేమో వెండీ బలహీనత కనిపెట్టి బలమైన మాటల్ని బరువుగా ప్రయోగించింది మార్గరెట్

డేవిస్ లాయిడ్ చివాలున తల ఎత్తి చురుకుగా చూశాడు వ్యర్థ ప్రసంగం యింక చాలించు అన్నట్లు చూపులతో మందలిస్తూ

మాటకి మాట విసరలేక వురిమి వురిమి చూసింది ఆమె వైపు వెండీ. మొండిగా

రావుగారు మాత్రం హరించిపోతున్న హారతి-కర్పూరంలా తనలో తాను కుమిలిపోయారు

ఎక్కడో మస్తిష్కంలో మారుమూల బారతీదేవి రూపం తీవ్రంగా ప్రతిబింబిస్తూ ఆయన ఎదనే ఒక ఎండ మావిగా మార్చేసింది!

* * *

హాస్పిటల్‌కి బయలుదేరేముందు వుదయం యింటికి వచ్చే పోస్ట్‌ని ఒకసారి కలయచూడటం ఆయనకి పరిపాటి కాని ఆ రోజు ఎందుకో బద్ధకించారు రావుగారు పనంతా పట్ట మహిషికి అప్పగిస్తూ

బ్రేక్‌ఫాస్ట్ భుజించాననిపించి, నెచ్చెలికి ఓ వీడ్కోలు ముద్దు యిచ్చి క్రొత్తగా కొన్న బెంజ్ కారులో వుల్లాసంగా బయల్దేరి వెళ్ళిపోయారు ఎప్పటిలా ఎనిమిదిన్నరకే

అనుకోకుండా ఆ రోజు పోస్ట్‌మేన్ చాలా బరువు మోసుకు వచ్చి యిచ్చాడు అందులో చాలామట్టుకు చెత్తా చెదారమే వుంది మెడికల్ కంపెనీ వాళ్ళ ప్రకటనలూ, క్రొత్త మందుల వివరాలు తెలియజేస్తూ వ్రాసిన వివరాలే సుమారు అన్నీ రెండో, మూడో మెడికల్ సేంపిల్స్ వున్న పేకెట్లు తప్పించి

ప్రాముఖ్యమైన వుత్తరం ముక్క ఒక్కటీ కనిపించలేదు మొదటి చూపులో ఆ ముద్దరాలికి విసుగెత్తి చేతిలో కట్ట శంకరరావుగారి ఆపీస్ టేబిల్ మీదికి విసిరింది. లేచి వెళ్ళి, ఆ వూపులో సగం వుత్తరాలు గురి తప్పి క్రింద పడ్డాయి చీదరించుకుంటూ నేల జారిన వుత్తరాల్ని యేర్చి ఒబ్బిడిగా పేర్చే ప్రయత్నంలో పడింది వెండీ ఆ పని చేయకపోతే తన అర్ధ నారీశ్వరుడు సాయంత్రం యింటికి వచ్చీ రాగానే ఎంత అలుగుతాడో ఆ ముద్దుల మగువకి బాగా తెలుసు అందుకే అతడితో లేనిపోని గొడవలు పెంచుకోటం యిష్టం లేక కాస్త నడుం వంచింది ఆ నెరజాణ ఆ సందడిలో ఓ రంగుల కవరు ఆ చిన్నదాని చూపుల్ని ఆకట్టుకుంది అనుకోకుండా మిగతా వుత్తరాలన్నీ ప్రక్కన పెట్టి అసక్తిగా విప్పింది ఆ వుత్తరం. దూర తీరాల నుంచి విమానంలో ఎగిరి వచ్చిందని వెంటనే పసికట్టి

ఇంగ్లీష్ భాషలో రాసి వున్న ఆ వుత్తరం సారాంశం యిది-

డియర్ బావగారు,

అక్క గుండె జబ్బుతో చనిపోయిందన్నది, మమ్మల్ని మభ్య పెట్టటం కోసం మీరు కల్పించిన కట్టు కథే కావచ్చు కాని అక్క ఆత్మహత్య చేసుకుందన్న అసలు కథ ఈ మధ్యే తెలిసింది నిజందాచి మీరు ఎవరికి మేలు చేయదలిచారో నాకు సరిగ్గా తెలీదు కాని అక్క అంత దీన స్థితికి దిగజారటానికి గల కారణం ఏమిటో అంతు పట్టక నేను మాత్రం చాలా సతమతమవుతున్నాను ఒకసారి మీరు యిండియా వస్తే అన్నీ మాట్లాడుకోవచ్చని అనుకుంటున్నాను ఇంత పెద్ద వయసు వచ్చాక అమ్మకీ నాన్నకీ యిలాంటి దారుణ వార్త చెప్తే ఏం జరుగుతుందోనన్న భయంతో నేను యింతవరకూ నోరు విప్పలేదు తమ్ముళ్ళకి కూడా ఈ సంగతి తెలియకుండా వుంచాను మరి అలా అని నేనేదో యిక్కడ నుంచి గూఢచారి వ్యవహారాలు కొనసాగిస్తున్నానని అపోహ పడేరు నిజానికి మీ మీద యింత వరకూ నాకు ఎప్పుడూ సదుద్దేశమే వుంది ఒక వేళ మీరు

# శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మృతి



ప్రముఖ పత్రికా రచయిత శ్రీ నార్ల వెంకటేశ్వర-రావు (76) ఫిబ్రవరి 16 ఉదయం హైదరాబాదులో గుండె పోటుతో మరణించారు. ఈయన కృష్ణా జిల్లాలోని కౌతవరంలో జన్మించారు. 'స్వరాజ్య'లో పత్రికారచనకి శ్రీకారం చుట్టారు. జనవాణి, ప్రజామిత్ర పత్రికలలో పని చేశారు 1942 నించి 1959 వరకూ ఆంధ్రప్రభ సంపాదకుడుగా ఉన్నారు 1960లో ఆంధ్ర జ్యోతి సంపాదకత్వాన్ని చేపట్టారు

పత్రికా రచయితగానే కాక సాహిత్య వేత్తగా, నాటక రచయితగా కూడా మంచి పేరు తెచ్చు-కున్నారు జాబాలి, సీతజోస్యం నాటకాలు వివాదాస్పద మైనాయి మావూరు, నేటి రష్యా, పాలస్తీనాలపై వ్యాసాలు రాసి పుస్తకాలుగా ప్రచు-రించారు వీరేశలింగం పంతులు, వేమనలపై మంచి గ్రంధాలు రాశారు నార్లవారి మాట, జగన్నాటకం, గడ్డ కొత్త పాత రచనలు బహుళ ప్రచారాన్ని పొందాయి శ్రీ నార్ల పత్రికా రచనకి చేసిన సేవకి గుర్తింపుగా ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది ఈయన రెండు సార్లు రాజ్య-సభ సభ్యులుగా పని చేశారు కేంద్ర సాహిత్య అకాడెమి, లలిత కళా అకాడెమి, రాష్ట్ర సాహిత్య అకాడెమిలలో సభ్యులుగా ఉన్నారు ఆంధ్రప్రదేశ్ పత్రికారచయితల సంఘం అధ్యక్షుడిగా కొంతకాలం ఉన్నారు తెలుగు దేశం ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభు-త్వానికి సాంస్కృతిక సలహాదారుగా శ్రీ నార్ల పని చేశారు మూడు అకాడెమిల విలీనానికి ఆయన సమర్పించిన నివేదిక తీవ్ర విమర్శలకి గురైనందు-వల్ల ఆయన ఆ పదవినించి వైదొలిగారు

శ్రీ నార్లకి భార్య, ముగ్గురు కుమారులు, అయిదుగురు కుమార్తెలు ఉన్నారు □

శలవు తీసుకుంటాను

ఇట్లు

రామభద్రరావు

ఆమె కళ్ళు అగ్ని గోళాలయ్యాయి చెక్కిళ్ళు ఎరుపెక్కాయి వెండికి నిజంగా వళ్ళు మండింది ఆ వుత్తరం చదివాక

యు సన్ ఆఫ్ ఎ బిచ్ హౌ డేర్ యు రైట్ లైక్ దట్

వుత్తరాన్ని గుప్పిటలో వేసి కసి తీరా నలిపింది వుక్రోషం పట్టలేక

ఓ క్షణం కూడా అక్కడ నిలబడలేక విసురుగా లాండ్ బార్‌లోకి వెళ్ళి నెపోలియన్ బ్రాందీ గ్లాసులో పోసుకునే ఓపికలేక సీసా ఎత్తి గడగడా త్రాగేసింది, ఆవేశం చల్లార్చుకోటానికి

ఈ వుత్తరంలో విషయాలు రావుకి తెలిస్తే ఏం జరుగుతుందో?

గతం గుర్తుకు వస్తే చాలు ఎంతో గాభరా పడిపోతుంటాడు అలాంటప్పుడు యిలాంటి వుత్తరం చూశాడంటే మనసు మార్చుకోకుండా వుంటాడని నమ్మకం ఏమిటి? తన మీద మోజు సన్నగిల్లితే తను ఏ మాత్రం సహించలేదు తన గురించి యింత వరకూ అతడికి ఏమీ తెలీదు అనుకోటం శుద్ధ అవివేకం అంతా పసి కట్టి కూడా ఏమీ ఎరగనట్లు ఎందుకలా ప్రవర్తిస్తున్నా-డబ్బా ఏదేమైనా సరే యిటువంటి పరిస్థితిలో తను మాత్రం రావుని దూరం చేసుకోకూడదు మరింత మచ్చిక చేసుకుని తగు జాగ్రత్త పడటం తప్పించి తను చేయగలిగింది ఏమీ లేదు ప్రస్తుతానికి?

ఇవీ వెండీ మెదడులో ముసిరిన వూహల మేఘాలు

'వుత్తరం చింపి పారేస్తే' వుసికొల్పింది వగలాడిని ఓ వక్రబుద్ధి

వెంటనే వుత్తరాన్ని రెండు ముక్కలు చేసింది

'నో నో ఈ వుత్తరం దాచి వుంచటమే మంచిది ఎందుకైనా పనికి వస్తుందేమో' తగు జాగ్రత్త తీసుకుంది ఆ తెల్ల దొరసాని తెలివిగా, రెండు ముక్కలనీ సెల్లోటేప్‌తో ఒకటి చేసి అతికించి బద్రంగా తన బీరువా లాకర్ పెట్టి తాళం వేస్తూ ఆ వుత్తరం చరిత్ర అతడితో ముగించాలని ఆ తరుణీ-మణి ఆరాటపడటంలో తప్పు లేదేమో?

## మండుటెండలో మంచు బొమ్మలు

ఎలాంటి తప్పు చేసినా బహుశా మీ మీద దురభి-ప్రాయం ఏర్పరచుకోలేనేమో?

మీరు మర్చిపోయినా, అక్కని మీరు మనసారా ప్రేమించారన్న సంగతి నాకు బాగాగుర్తుంది మరి!

ఇంతకీ అక్క ఈ అఘాయిత్యానికి పాల్పడిన సంగతి నా వరకూ ఎలా వచ్చిందని కదూ మీ అనుమానం వర్రీ అవకండి నిజం నిలకడ మీద ఎప్పుడో ఒకప్పుడు బయటపడక మానదు వెను-కటికి ఎవరో అన్నట్లు ఎంతమందినైనా కొంత కాలమే మోసపుచ్చవచ్చు కాని కలకాలం కన్ను కప్పి అందరినీ ఆడించటం అసంభవం ఏమంటారు? అనవసరంగా ఆవేశపడకుండా నా బాధేమిటో కాస్త అర్థం చేసు-కోటానికి ప్రయత్నించమని మనస్పూర్తిగా వేడు-కుంటున్నాను

ఎంతైనా భారతికి తోడబుట్టినవాడిని కదా, పైగా పెద్ద వాణ్ని కూడాను అందుచేత ఆ దురదృష్ట-వంతురాలి తొందరపాటుకి గల కారణం ఏమిటో తెలుసుకునే హక్కు కొంతవరకూ వుంటుందని మీరు వప్పుకుంటారని ఆశిస్తున్నాను

వివరాలతో వెంటనే వుత్తరం రాసినా సరే లేదా ఓసారి యిండియా ప్రయాణం పెట్టుకున్నా మంచిదే నేను యింకా పాలకొల్లులో బెల్లం వ్యాపారమే చూస్తున్నాను


అన్నట్లు అడగటం మరిచాను మళ్ళీ మీరు పెళ్ళి చేసుకున్నారట కదా అక్క పోయిన అయిదారు నెలలకో?

అక్క వదిలిపోయిన స్థానాన్ని మీరు ఓ పరాయి దేశస్థురాలికి అంత తేలికగా ఎలా ధారపోయ-గలిగారో ఆ దేముడికే తెలియాలి కాని భారతి లేని లోటు తీర్చకపోయినా ఆ దొరసాని కనీసం మీ ఆనందాలు, ఆడంబరాలు తీరుస్తూ నిత్యావసరానికి పనికి వస్తుందని ఆశిద్దాం ఏమంటారు?

## సార్థకం!

జీవితపు మలి సంజెలో
వెను దిరిగి చూస్తే
నీ కోసం నిలిచిన నేస్తం,
నీ కోసం విరబూసిన హృదయం,
ఒక్కరైనా, ఒక్కటైనా
మిగిలి వుంటేనే నీ బ్రతుకు సార్థకం!

—"కిరణ్ ప్రభ"




ఆ సాయంత్రం శంకరరావుగారు యింటికి రాగానే ఎదురు వెళ్ళి, ఆయన్ని హృదయానికి హత్తుకుని ఎనలేని ముద్దులతో ముంచేసింది వెండీ వయ్యారం వలికిస్తూ, ఏమీ ఎరగనట్లు నటిస్తూ

ఉన్నట్లుండి వెండీ ఎందుకంత ప్రేమ వలకబోస్తుందో అర్థం కాక అయోమయంగా చూశారు శంకరరావుగారు పిచ్చివాళ్ళతో 'ప్రొద్దుట నుంచి సాయంత్రం వరకూ సతమతమవుతూ, విసిగి వేసారి యింటికి వస్తే- 'టీ, ఈజ్ ఆన్‌ది టేబిల్ డార్లింగ్ హెల్ప్ యువర్ సెల్ఫ్ ' అంటూ ఏ అమెరికన్ క్రైమ్ థ్రిల్లర్ సినిమానో వీడియోలో వేసుకుని టి వి ముందు కూర్చుని వుండే పత్నీ రత్నం వున్నట్లుండి ఎక్కడ లేని ఆప్యాయతని కుంబ వృష్టిగా కురిపిస్తుంటే ఎవరు మాత్రం నివ్వెరపోరు?

వెల్ వెల్ ఏమిటి విశేషం మంచి హుషారుగా వున్నట్లున్నావ్ అంటూ ఆమెను కాస్త దూరంగా జరిపి పట్టు విడిపించుకున్నారు రావుగారు వుక్కిరిబిక్కిరి అవుతూ

అయ్ లవ్‌యు సో మచ్ డార్లింగ్ కైపెక్కించే చూపులతో కొంటెగా చూస్తూ ఆయన్ని మరింత అంటుకపోయింది, ఆ అందాల వల్లి అధరామృతం లంచంగా పెట్టి విరబోణి వెచ్చని వూపిరి సోకగానే ఆయన వళ్ళంతా పులకరించింది

అయ్ నో అయ్ నో కలకంఠి కౌగిలిలో యింపుగా యిమిడిపోతూ తనని తాను మరచిపోయారు రావుగారు, క్షణ కాలం

వెయిట్ ఎ మినిట్ స్వీట్ హార్ట్ యింతకీ అసలు కథ ఏమిటో చెప్పావు కాదు సుకుమారి చెంపలు నవరిస్తూ సున్నితంగా అడిగారు, అతృత పట్టలేక డోంట్ బి సిల్లీ డార్లింగ్ ముచ్చటగా మందలిస్తూ కట్టుకున్న వాడ్ని కౌగిలించుకోటం కూడా ఓ కథేనా నీకు యు సిల్లీ మేన్ నేనెప్పుడూ హుషారుగానే వుంటాను నువ్వేమీ పట్టించుకోవుగాని అందంగా అలిగింది వెండీ ముద్దరాలి మమకారం కోసం అర్రులు చాచే శంకరరావుగారి మనసు మంచులా కరిగిపోయింది, మరుక్షణమే

ఏం చెప్పాలో తోచక ఆమె[illegible] పట్టుకుని పెదవులు చుంబించారు రావుగారు తనివి తీరా

కమాన్ లెట్ అజ్ హేవ్ సమ్ టీ అంటూ ఆయన చేతులు విడిపించుకుని డైనింగ్ రూమ్ వైపు దారి తీసింది వెండీ మంత్రించబడ్డ మనిషిలా ఆ ముగ్ధ మోహినిని అనుసరించారు రావుగారు మత్తుగా చూస్తూ

అతి విలువైన షిఫాన్ డ్రస్ వేసుకుని చూడముచ్చటగా ముస్తాబయ్యింది వెండీ ఆ రోజు ప్రత్యేకంగా ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనే సుందరాంగుల స్థాయిలో ఆ పుత్తడి బొమ్మ కూడా ఎవరో శిల్పి నేర్పుగా, ఓర్పుగా చెక్కినట్లు, వంపులు తిరిగి సొంపుగా వుంటుందేమో, ఆ చక్కని దుస్తుల్లో మరింత ఆకర్షణీయంగా కనిపిస్తూ ఏ మగాడికైనా మోహం పుట్టించేటంత అందంగా వుంది

అలాంటి సుకుమారి వున్నట్టుండి ప్రసన్నురాలై వలపు జల్లులు కురిపిస్తుంటే, గుండె నిబ్బరమే కరువైపోతున్న రావుగారు మనోనిగ్రహం కాస్తా కోల్పోవటంలో వింతేముంటుంది?

సన్నని వస్త్రాల్లో దాగలేక సుతి మెత్తని హృదయ కుహరాలు కనువిందు కలిగిస్తుంటే, తను ఎప్పుడో కొని యిచ్చిన వజ్రాల లాకెట్టు వక్షం మీద ఎత్తు పల్లాల మధ్య ఎగిరెగిరి పడుతుంటే, వెండీ మరింత వుద్వేగంతో వూపిరి పీలుస్తుంటే ఎవరికో కుదిర్చిన పిచ్చి తనకు పట్టినట్లు ఫీల్ అయ్యారు రావుగారు

టెల్ మి డార్లింగ్ ఈ రోజు స్పెషల్ ఏదైనా ప్రోగ్రామ్ పెట్టావా ఏమిటి అపురూపంగా నవ్వాయి అర్ధాంగి అందించిన ప్లమ్ కేక్, స్పైసీ టీ సేవిస్తూ

డేవిడ్ ఎసక్స్ కాన్సర్ట్ వుందట బ్రైటన్ థియేటర్‌లో వెళ్దామా ప్లీజ్ అంది ఆ గారాల గువ్వ గోముగా

నీకు తెలుసుగా పాప్ మ్యూజిక్ అంటే నాకు తలనొప్పని

అయ్ నో అయ్ నో బట్ స్టిల్ ఒక్కసారి రాలేవా నాకోసం ప్లీజ్ డార్లింగ్

ఆల్ రైట్

రియల్లీ

వెంటనే ఒప్పుకుంటాడని వూహించలేదేమో కించిత్తు విస్మయం కనబరిచింది వెండీ

ష్యూర్ డార్లింగ్ వైనాట్ నీ ఆనందంకంటే నాకు కావలసింది ఏముంటుంది చెప్పు మరలుకొల్పే ముద్దుల మగువ నీలి నేత్రాల్లోకి నిశ్చలంగా చూస్తూ ఎదలో స్పందిస్తోన్న శృంగార తరంగాల దాటికి తట్టుకోలేక కుర్చీలోంచి లేవనెత్తి గట్టిగా వాటేసుకున్నారు వారిజాక్షి వెండీని, అమాంతంగా

మరోగంటలో రావుగారి అవతారం కూడా మారిపోయింది ఈవినింగ్ బ్లాక్ సూట్ వేసుకుని నల్ల రంగు బౌ పెట్టుకుని, బ్లూ స్ట్రేటస్ బాడీ లోషన్ పూసుకుని ముచ్చటగా ముస్తాబయ్యారు అసలే యింగ్లాండ్ నీళ్ళు పడి కాస్త రంగు తేలారేమో ఆ చక్కనైన దుస్తుల్లో యింకాస్త హుందాగా కనిపించారు ఆ చక్కని చుక్కకి వాత్సల్యం దాచుకోలేక మీద పడి గాఢంగా ముద్దాడింది వెండీ- యు ఆర్ రేదర్ వెరీ స్మార్ట్ స్వీట్ హార్ట్ రియల్లీ రావ్ జస్ట్ లైక్ జేమ్స్‌బాండ్ అయ్ సపోజ్ అని మెప్పుగా అంటూ

కమాన్ డార్లింగ్ ఎంత మొగుడ్నే అయినా మరీ అంత పెద్ద పొగడ్త పనికి రాదు డోంట్ ఎంబార్స్ మి ప్లీజ్ మొగమోటపడ్డారు శంకరరావు బయిలుదేరే ముందు తన ఆఫీస్ గదిలో కి వెళ్లారు ఆయన చెక్ పుస్తకం బేంకర్స్ కార్డ్ తెచ్చుకోటానికి

టేబిల్ మీద పడి వున్న వుత్తరాలు కట్ట ఆకట్టుకుంది ఆయన్ని క్షణకాలం, త్వరత్వరగా వుత్తరాలన్నీ ఓ సారి తిరగేసి ప్రత్యేకంగా విప్పి చదవాల్సినవేమీ కనిపించకపోవటంతో అన్నీ టేబిల్ మీదకి గిరాటేసి వెనక్కు తిరిగారు- వెండీ అయామ్ రెడీ అని గట్టిగా అరుస్తూ ఆ వూపులో చెక్‌బుక్ చేతిలోంచి జారి కార్పెట్ మీద పడింది సూట్‌తో అవస్థ పడూ- మై గుడ్‌నెస్ అయామ్ గెటింగ్ ఓల్డ్ అని తనలో తాను నవ్వుకుంటూ ముందుకువంగారు




తనకంటే బలవంతులైన వారివల్ల కలిగే ఆపదను తప్పించుకొనుటకు దేవతలకు ప్రభువైన ఇంద్రుడు బ్రహ్మ మున్నగువారిని తరచుగా ఆశ్రయించేవాడు ఒక్కొక్కపుడు యుక్తి పన్ని అపాయాన్ని తప్పించుకునేవాడు యుక్తివల్ల ఉపద్రవాన్ని తప్పించుకున్న గాధ ఒకటి మాంధాతకు సంబంధించింది

మాంధాతృ చక్రవర్తి మహా బలపరాక్రమ సంపన్నుడు భూలోకంలోని రాజులనందరినీ జయించినా అతనికి తృప్తి కలగలేదు ఇంద్రుణ్ణికూడా జయించాలనే కోరిక అతనికి కలిగింది అందువల్ల రాజు స్వర్గంపై దాడిచేయడానికి బయలుదేరాడు ఈ సంగతి యింద్రుడికి తెలిసింది ఆ మాంధాతను ఎదుర్కోవ డం అసాధ్యమని, యుక్తిచేతనే అతనివల్ల వచ్చే ఆపదను తప్పించుకోవాలనీ ఇంద్రుడు తగిన ఉపాయం ఆలోచించాడు అతడు మార్గంలోనే మాంధాతను కలుసుకుని "ఓ భూలోక చక్రవర్తీ!నువ్వు నాతో యుద్ధానికి వస్తున్నట్లు నాకు తెలుసును నేనూ దానికి సిద్ధంగానే ఉన్నాను కాని, ఒక సంగతి నీవు రాజులనందరినీ జయించినా, మహా వీరుడు లవణాసురుడు మిగిలి వున్నాడు అతణ్ణి జయించి ఆ వెనుక నాతో యుద్ధానికి రా సిద్ధంగా ఉంటాను" అని అన్నాడు అతడు లవణుణ్ని జయించలేడని, అతని దగ్గర ఉన్న శూలాయుధం చేత హతుడు కాగలడనీ ఇంద్రుని నమ్మకం అలా జరిగితే, తనకు అపాయం తప్పుతుంది-గదా!

ఇంద్రుని మాటకు మాంధాత సమ్మతించి వెనుకకు వెళ్ళిపోయాడు లవణాసురుడి తండ్రి మధువు- అతడు మహేశ్వరుణ్ణి గురించి ఘోర తపస్సు చేసి, అతని అనుగ్రహం పొందాడు శివుడు తన త్రిశూలంవల్ల ఒక శూలాయుధాన్ని సృష్టించి ఇస్తూ, దీన్ని శత్రువుపైకి ప్రయోగిస్తే, ససైన్యంగా అతడు భస్మం కాగలడు ధర్మాన్ని తప్పి యుద్ధం చేస్తే మాత్రం ఇది నన్నే చేరుతుంది" అని అన్నాడు

మధువు ఆ ఆయుధాన్ని లవణునికి ఇచ్చాడు ఆ ఆయుధం మూలంగా ఆ రాక్షసుడు అందర్నీ హతులను చేస్తున్నాడు ఆ శూలాయుధానికి ఎదురులేదు ఈ సంగతి ఇంద్రునికి తెలుసును అందువల్లనే అతడు మాంధాతను లవణునిపైకి వెళ్ళడానికి ప్రోత్సహించాడు

మాంధాత లవణుని ఎదిరించి, అతడు ప్రయోగించిన శూలం వల్ల మరణించాడు ఇంద్రునికి ఆ రాజువల్ల ఆపద తప్పిపోయింది

–బులుసు వేంకట రమణయ్య

## మంచుటెండలో మంచు బొమ్మలు

అనుకోకుండా, ఆ ప్రయత్నంలో చిరిగిన ఓ కవరు ముక్క చిక్కుకుంది ఆయన చూపుల్లో, చెక్ పుస్తకంతోపాటు అదీ అందుకుని ఆసక్తిగా చూశారు సగం చిరునామాతో, యిండియన్ స్టాంపులు అంటించి వున్న ఆ ఎయిర్ మెయిల్ కవరు చూడగానే ఆయన ముఖంలో రంగులు మారాయి

బయటకు వచ్చిన భర్తని చూసి- ఆల్ రైట్ డార్లింగ్ షల్ వుయ్ గో నౌ. అంది వెండీ లాంజ్‌లో డ్రెస్సింగ్ అద్దం ముందు నిలబడి, తన ముస్తాబుకి తుది మెరుగులు దిద్దుకుంటూ

ష్యూర్ అంటూ పరాకుగా జవాబిచ్చి- "హనీ డిడ్ అయ్ హేవ్ ఎనీ పర్సనల్ పోస్ట్ టుడే " అని అడిగారు గుచ్చి గుచ్చి చూస్తూ

వులిక్కిపడింది ఆ వగలాడి, అయినా తొణక్కుండా తనని తాను తమాయించుకుని అద్దంలో కనిపిస్తున్న అర్ధనారీశ్వరుడి వైపు చూపులు కేంద్రీకరించి-

ఒకటీ రెండూ కాదు ఓ డజను వుత్తరాలు వచ్చాయి మరి అన్నీ నీ టేబిల్ మీదే పెట్టాను ఏమైనా వుంటే ఆ కుప్పలోనే వుండాలి అయినా యిప్పుడు ఆగొడవంతా ఎందుకు కాని వచ్చాక చూసుకోవచ్చునులే డార్లింగ్ కమాన్ అంది సమయస్ఫూర్తితో సర్ది చెప్పటానికి ప్రయత్నిస్తూ

అయితే యిండియా నుంచి ఏమీ వుత్తరాలు రాలేదన్నమాట

నో నాట్ దట్ అయ్ నో ఆఫ్ కొట్టిపారేసి శ్రీవారి చేయి అందుకుంది వెండీ విలాసంగా

అయితే యిది ఎప్పటిదో పాత కవర్ అయి వుండాలి అంటూ తేలిక పడ్డ మనసుతో శ్రీమతివైపు చిలిపిగా చూస్తూ చేతిలో వున్న చిరిగిన కవరు ముక్కల్ని డస్ట్ బిన్‌లోకి విసిరారు శంకరరావు

వివర్ణమైన ముఖంలో ఆందోళన దాచకోలేక అవస్థపడింది వెండీ రవ్వంత చిరు నవ్వు రంగు పూసుకున్న బుగ్గల మీద రువ్వుకుంటూ

ఆలస్యం దేనికి వెళ్దామా మైడియర్

ముద్దుల యిల్లాల్ని ముందుకు నడిపించి తీసుకువెళ్లారు రావుగారు చెట్ట పట్టుగా చేతిలో చేయి వేసి పట్టుకుని

హేమంతంలో శ్రీమతి చెంపల మీద స్వేద బిందువులు చిరు నాట్యం ఎందుకుచేస్తున్నట్లబ్బా అన్న ఆలోచన శంకరరావుకి కలగకపోలేదు కాని ఆ చిరు చెమటల్లో శంకించాల్సిన తప్పేమీ గోచరించలేదు ఆయనకి ఆ హడావిడిలో!

(ఇంకా ఉంది)

పెద్దకథ

# మండుటెండలో మంచుబొమ్మలు

సాయిరమేష్ (రాధ)

(గత సంచిక తరువాయి)

ఆ రోజు శంకరరావు కావాలనే యింటికి లేట్‌గా వచ్చారు. ఎప్పటిలా శీతాకాలపు యింగ్లీష్ వాతావరణం మూడింటికే పగటిపూటకి స్వస్తి చెప్పి చీకటికి సుస్వాగతం పలుకుతుందేమో, సాయంత్రం ఏడు గంటలు దాటకుండానే అర్ధరాత్రిని గుర్తు చేస్తోంది ఆగనికాలం ఆ రోజుకూడా. అంతవరకూ హాస్పిటల్‌లో తన కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చుని పర్సనల్ స్టీరియోలో ఘంటసాల గారి పాత పాటలు వింటూ గంటల తరబడి వుండిపోయారు.

ఓ వారం పది రోజుల నుంచి రావుగారి మనసు మనసులో లేదు. బాధో, బెంగో తెలియని దురావస్థ మనసుని పదే పదే పీకుతుంటే, జరిగింది తలచుకుని దిగులు చెందాలో లేక దుఃఖం దిగమ్రింగి మొండిగా బ్రతకాలో తోచక తికమక పడుతున్నాడాయన.

వెండీ యింట్లోలేదు. బదులుగా డైనింగ్ టేబిల్ మీద ఆమెగారు వదిలిపోయిన ఓ వుత్తరం ముక్క మాత్రం రెక్కలు తెగిన పక్షిలా బిక్క చచ్చిపడివుంది రావుగార్ని రెచ్చగొట్టటానికి అన్నట్లు.

ఆ పిట్టలేఖ సందేశంయిది –

ప్రియమైన శ్రీవారికి,

డిస్కో పార్టీకి రమ్మని డయానా బలవంతం చేస్తే వెళ్ళక తప్పిందికాదు. సారీ డార్లింగ్ ఏమీఅనుకోక. తొందరగా వచ్చేస్తానుగా.నీకోసం కమ్మటి ఫలావ్ రైస్ నేనే స్వయంగా వండి పెట్టాను. మిగతా వంటకాలన్నీ మెయిడ్ చేసిందనుకో. అన్నట్లు ఈరోజు మెన్యూలో ఏముందో తెలుసా...నీకు అత్యంత ప్రీతికరమైన తందూరీ చికెన్.... హౌ ఈజ్ యిట్..... హోప్...యువిల్ ఎంజాయ్ ఎవ్రీ తింగ్... టేబిల్ అరేంజ్ చేశాను. వంటకాలు మాత్రం మైక్రో ఒవెన్‌లో వుంచాను వేడిగావుంటాయని. శ్రమ అనుకోకుండా అన్నీ వడ్డించుకుని తిను, స్వీట్ హార్ట్.. సి. యు..టు...నైట్ –

నీ ప్రియమైన, వెండీ

'ఈవిడగారికి యిప్పుడు డిస్కో కావాల్సి వచ్చింది కాబోలు.. వున్నట్లుండి ఈ సూడిదలు ఏమిటో' పళ్ళు పటపటలాడిస్తూ ఆలిమీద కోపం ఆయిల్లాలి లేఖ మీద చూపించారు శంకరరావు చింపి ప్రోగులు పెడుతూ

అయినా వుద్రేకం చల్లారలేదు ఆయనకి. మాల్ట్ [illegible] ముక్క కాదు, కనీసం చల్లనినీళ్ళైనా కలుపుకోకుండా.

అప్పటికీ ఆయనకి వుపశమనం కలుగలేదు. మేడమీద స్టోర్ రూమ్‌లోకి వెళ్ళి లాఫ్ట్‌లో ఓమూల దుమ్ముపట్టి పడివున్న ఆల్బమ్ లన్నీ బయటకు తీశారు. బూజు దులుపుతూ ఒక టొకటి తిరగవేస్తుంటే, ఆయన మనసు ద్రవించి పోయింది. 'నీదే తప్పంతా' అని ఎవరో నిలదీసి వెక్కిరించినట్లు ఫీల్ అయ్యారు. భారతీదేవి, తనూ కలిసి తీయించుకున్న మనోహరమైన రంగుల బొమ్మలవి. పదిహేనేళ్ళ పండంటి సంసారంలో ఆఖరికి తను మిగుల్చుకున్న తీరని వేదన, భారతి వదలిపోయిన తియ్యని అనుభూతి ఆ ఫోటోలు మాత్రమే అన్న మనో భావన ఆయన హృదయానికి ఓ రంపపు కోత అయ్యింది, మనసుని మరింత వికలపరుస్తూ.

'భారతితో చేసుకున్న బ్రతుకు పంతగ యిక తిరిగి రానిదే కదా' అన్న ఆలోచన చెలరేగగానే ఆయనలో దుఃఖం సుడులు తిరిగింది.

విస్కీ వేడికి గుండెల్లో కరుగుతోన్న విచారం ఏదో తెలియని గుబులు పుట్టించటంతో ఆర్ద్రమైన ఆయన కళ్ళు కన్నీటి ధారలు కట్టాయి. దట్టమైన మేఘ మాల ఎత్తైన హిమగిరి తాకిడికి తాళలేక ధారాళంగా వర్షించినట్లు.

జీవితంలో అది రెండోసారి శంకరరావు గారు భారతి కోసం పరితపించటం –

మొదటిసారి పెద్దల్ని ఎదిరించి ఆ బంగరు బొమ్మని పొందలేనేమో అన్న పిరికి తనంతో, యిప్పుడు చేతులారా తన భారతిని కోల్పోయేనే అన్న విచారంతో. బహు చిత్రమైనది జీవితం ! మనిషి కోరింది మనసు కోరదు, మనసుకోరింది మనిషికి దక్కదు. మనసూ, మనిషీ కోరిందీ , రెండిటికీ దక్కిందీ ఒక్కటే అయితే మనిషికి దేముడుతో అసలు పనే వుండదేమో?

అర్ధరాత్రి దాటుతోంది. శంకరరావుగారి యింటి దగ్గర రెండు కార్లు వచ్చి ఆగాయి.

ఓ వయ్యారి భామ ముందు కారులోంచి దిగి రెండో కారు దగ్గరకి వెళ్ళింది.

"థాంక్యూ ఫర్ ది ఈవినింగ్....డార్లింగ్" అంటూ అద్దందించుకుని తల బయటకు పెట్టి చూస్తున్న దొరబాబుకి వీడ్కోలు చెప్పింది వెండీ ముచ్చటగా ముద్దిడుతూ అసలు స్వర్గం ఎలా వుంటుందో..... [illegible] కలిసివున్న ప్రతిక్షణం మాత్రం నిజంగా నాకు స్వర్గమే అనుకో.... ప్రామిస్...., అయ్ డోంట్ వాంట్ టు మిస్ యు.. హనీ....." అన్నాడు ఆ బుల్లోడు కొంటి చూపులో క్లైమాక్స్ చేరుకునే వెండీ అందాలు గ్రోలుతూ.

"అయ్ నో డార్లింగ్...యు ఆర్ క్రేజీ ఆఫ్ మి.... ఈ చాటుమాటు మంతనాలు నాకూ యిష్టంలేదు మరి... కాని ఏంచేస్తాం.... కొన్నాళ్ళు .. ఈ దాగుడు మూతల ఆటలు ఆడక తప్పదు .... అయ్ టూ.. కాంట్ రెసిస్ట్ దిస్ టెంప్టేషన్ మచ్ లాంగర్..... స్వీట్ హార్ట్....." అంది గోముగా లాలిస్తూ.

"ఆ ముసలాడితో చెప్పేయకూడదూ.... అసలు సంగతేమిటో" పరిహసించాడు పీటర్ వెకిలిగా నవ్వుతూ.

"నీకేమైనా మతి పోయిందా... మన గుట్టు బయటపెడితే ఆపెద్దమనిషి నిన్ను నన్నూ యింట్లోకి ఆహ్వానించి సన్మానిస్తాడనుకున్నావా ఏమిటి....రావ్ విషయం నాకు బాగా తెలుసు కాని... డోంట్ యు ఎవ్వర్ డేర్ టు థింక్ ఆఫ్ యిట్.. యు సిల్లీ బాయ్... బుద్ధిచెప్పింది వెండీ సోగ్గాడి చెంప మీద చిన్నగా కొడుతూ.

"సన్మానించక్కర్లేదోయ్ ... గుండెపగిలి ఛస్తే చాలు.... వాడి చరిత్రసమాప్తం... మన కథ సుఖాంతం... అదేకదా నీ ప్లాన్ అంతా ..."పగలబడి నవ్వాడు పీటర్.

"డోంట్ బి సొరూడ్ పీటర్... ఎంతైనా అతడు నాభర్త.. ఆ విషయం మర్చిపోవద్దు అండర్‌స్టాండ్.... ఏది ఎలా దక్కించుకోవాలో ఏమి తెలీదు కదా నీకు.. చిన్న తరహా చేష్టలు పోలేదు సుమా నీకు యింకా...." మందలించింది వెండీ.

"ఓకె స్వీట్ హార్ట్... అయ్ ప్లీడ్ గిల్టీ... ఆల్‌రైట్ దెన్... యిప్పుడు చెప్పు ఏంచేద్దామనుకుంటున్నావో" ఆరాతయాలని ఆరాటపడ్డాడు పీటర్.

"నీకేమైనా మతిపోయిందా... చెయ్యటానికేముంటుంది... యిది నాయిల్లు నాసంసారం... దక్కించుకోటం నా కర్తవ్యం..." అంది ఎగతాళిగా.

"కమాన్ స్వీట్ హార్ట్.. డోంట్ టెల్‌మి స్టోరీస్.... నువ్వు ఏదో చాలాపెద్ద ఐడియాలో వున్నావని వూహించలేననుకున్నావా ఏమిటి...

"సర్లే.. నీతోవాదన నాకెందుకు కాని.... లెట్ మిగో....."

చటుక్కున ఆమె చేయి అందుకుని ఆ పాడు

పీటర్. "ప్లీజ్... వోంట్ యు టెల్మి" అని బతిమాలుతూ;

"ఇప్పుడు కాదు.. మరోసారి ఎప్పుడైనా తీరుబడిగా కూర్చుని డిస్కస్ చేద్దాం. ఆవిషయం యు ... ఫాలో యిప్పటికే చాలా ఆలస్యం అయినట్టుంది. నువ్వు యిక వెళ్ళటం మంచిదేమో..." అంది వెండీ కలవరపడి చుట్టూ కలయచూస్తూ.

"ఆల్ రైట్ డార్లింగ్.. ఎప్పుడో చెప్పు విడిచి పెడ్తాను" అన్నాడు చేయి గట్టిగా పట్టుకుని తనవైపు లాక్కుంటూ.

"అదే ఆకంగారే వద్దంటున్నాను. చూస్తుంటే నా ప్లాన్ అంతా చెడగొట్టేట్టున్నావే... ఫర్ గుడ్ నెస్ సేక్ డోంట్ బి ఎ ఫూల్.. యు అండర్స్టాండ్...."

"అఫ్ కోర్స్... అయ్.. డు.." అన్నాడే కాని చేయి మాత్రం వదలలేదు చిలిపిగా. పెనుగులాడింది వెండీ మనసిచ్చినవాడి పెంకితనానికి చిన్నగా నొచ్చుకుంటూ


"ఎప్పుడో చెప్తే వదిలేస్తానన్నానుగా..." రెట్టించాడు పీటర్ కొంటెగా నవ్వుతూ వెండి కాస్త దగ్గరకు జరిగింది మచ్చిక చేసుకుని ఆ మగధీరుడి పట్టు తప్పించుకోవాలన్న నెపంతో. కాని మురిపించే ఆమనోహరి చిరునవ్వు చూడగానే మత్తెక్కిన మనసు అతడి మనోనిగ్రహాన్ని మరింత సడలించిందే కాని, పిడికిలి పట్టు మాత్రం విడిలించలేదు.

బలంగా దగ్గరకు లాక్కుని ఎగిరిపోతున్న వెండీ అందాన్ని లాఘవంగా తనచేతుల్లో యిముడ్చుకోవాలని తాపత్రయపడ్డాడు పీటర్.

"యు రిచెడ్ ఫెలో....." అంటూ ఆమాషాకి చేతి మీద కొట్టి నాజూకైన యవ్వనం మరోసారి నలిగి పోకుండా జాగ్రత్తపడింది వెండీ.

విసుగెత్తితే వెండీ ఏంచేస్తుందో పీటర్కి బాగా తెలుసు. అందుకే తాపం చల్లార్చుకుని చేయి వెనక్కు తీసుకున్నాడు.

చిన్నబుచ్చుకున్న చెలికాడి ముఖం చూడగానే ఎన్నడలేని జాలి పుట్టుకు వచ్చింది ఆపగలాడకె.



ముందుకు వంగి చెంపకు చెంపరాస్తూ - "ఆల్ రైట్.. మైలవ్.... అయ్ విల్ ఫోన్ యు టుమారో... ఓ.కె..." అంది మృదువుగా పెదవులు అందించి ఘాటైన ముద్దుతో ఘనంగా వీడ్కోలు చెప్తూ.

వదిలి వెళ్ళటం యిష్టంలేకపోయినా అంతటితో 'గుడ్బై' చెప్పటం తప్పనిసరయ్యింది దొరబాబుకి. ఆ సాయంత్రమంతా వెండీతో గడిపిన మధుర క్షణాలు, కొనసాగించిన విలాస క్రీడలూ మనసులో నెమరు వేసుకుంటూ కారుని రోడ్డుపట్టించాడు పీటర్.

గదిలో లైట్లు ఆర్పి కిటికీ నెట్ కర్టెన్ వెనుకనిలబడి మేడపై నుంచి తొంగిచూస్తూ జరుగుతోందంతా జాగ్రత్తగా గమనిస్తున్నాడు. అయింటి యజమాని అన్న విషయం ఆ తిల్లజంటకి అప్పటిలో తెలిసే అవకాశంలేదు.

# మంచుటెండలో మంచు బొమ్మలు

విస్కీ మత్తు యింకా వదలకా రోడ్డుమీద పాగ్ లైట్ల మసకవెలుగుల్లో చూపుసరిగ్గా ఆనకా ఏదో స్పష్టంగా చూడాలని ప్రయత్నించి విఫలులయ్యారు శంకరరావు ఆయన కనిపెట్టిందంతా ఒక్కటే – ఏవో రెండు జీవాలు క్రింద కదలాడుతూ కృత్రిమమైన కోర్కెలతో చలికాగుతున్నాయని' ఆ దృశ్యంచాలు మాటేసి నక్కిన ఆ వేటగాడి నిండుగుండెల్లో అప్పటికే రగులుతోన్న బలిదాహాన్ని భగ్గున మండించటానిక ?!

బెడ్‌రూమ్‌లోకి వడివడిగా వచ్చింది వెండీ. యింకెక్కడా వెదక్కుండా ఆ భామినికి బాగా తెలుసు శ్రీవారు పదిన్నరకే పడక ఎక్కుతారని

డార్లింగ్ ఆర్ యు దేర్ కంఠంలో కోకిలారవం కుప్పించి, చిరు చీకటిలో పతిదేవుడ్ని వెదుక్కుంటూ పడక తడిమింది వెండీ. నంగనాచిలా

మెలుకువగా వుండకూడా మాట్లాడలేదు ఆయన

నిద్రపోతున్నాడో లేదో అర్థంగాక దగ్గరకు వచ్చి తొంగిచూసింది

అమాంతంగా ఆమెను చుట్టుముట్టి మీదకు లాక్కున్నారు శంకరరావు

కెవ్వున అరిచింది వెండీ పూవారుచని తాకిడిక తూలిపడుతూ

పగలబడి నవ్వి – యింత పిరికితనం పనికిరాదు సుమా అన్నారు పళ్ళుకొరుకుతూ

నువ్వు యిలా నిద్ర నటిస్తావని నేనేమీ కల కనలేదు మరి ధైర్యంగా నిలబడటానికి

అలక చూపించింది మాటల్లో ఆ అందాల చిలక వెలవెలబోయిన ముఖారవిందాన్ని జీరోవోల్ట్ బల్బులా ఓ చిరుదరహాసంతో చిన్నగావెలిగిస్తూ

నువ్వు ప్రక్కలో లేకుండా నాకు నిద్ర ఎలా పడుతుంది చెప్పు ఆ చీకటిలో అర్ధాంగి ఆరాటాన్ని అవలోకించాలనుకోటం ఎంత అవివేకమో ఆయనకు బాగా తెలుసు అందుకే ఆప్యాయంగా ఆమెను పొదివి పట్టుకుని భుజాలు నిమురుతూ అనునయించారు–

అన్నట్టు డిస్కో బాగా జరిగిందా చాలాసేపు వున్నట్టున్నావ్ ఎంజాయ్డ్ యువర్‌సెల్ఫ్

సారీ డార్లింగ్ ఓల్డ్ ఫ్రండ్స్ అంతా కలిసి ఏదేదో మాట్లాడుతుంటే అలా కూర్చుండి పోవాల్సి వచ్చింది బాగా లేట్ అయ్యింది కదూ అయామ్ సారీ బైదీ వే నీకేమైనా యిబ్బంది కలిగించానా అంది పెదవులపై ప్రేమ పూసుకుని

ఓ నో నాట్ యిన్ ది లీస్ట్ అయితే పార్టీ అంతా బాగా జరిగిందన్నమాట

ఓ యస్ స్మేషింగ్ డార్లింగ్

విభూతి వడిలోంచి లేచి వళ్ళు విరుచుకుంది వెండీ బద్ధకంగా

బాగా డాన్స్ చేసి అలిసిపోయినట్టున్నావ్ ఆయన మనసు కుతకుతలాడుతుంది కసితో కోపంతో

అఫ్‌కోర్స్

ఎవరో కూడా వచ్చి దిగబెట్టినట్టున్నారు

వలువలు విప్పి డ్రెస్సింగ్ చెయిర్ మీదకి విసురుతూ అవును డార్లింగ్ అంది ఆహ్లాదంగా

ఎవరట నీతో వచ్చింది

యింకెవరు నా ఫ్రండ్ డయానా నీకు తెలుసుగా వార్డ్ ఫైవ్ సిస్టర్

అయ్ నో డయానా రేచల్ నా

ఎగ్జాక్ట్‌లీ

ఆయన ప్రక్కలో చోటు చేసుకోకుండా, కావాలనే మంచం ప్రక్కన నిలబడి తన నగ్నసౌందర్యాన్ని శంకరరావు ముందు ప్రదర్శించింది వెండీ వున్నట్లుండి బెడ్‌లైట్ వేసి ఒక్కసారిగా శయ్యాగారాన్ని ఓసుందర స్వర్గం చేసి చూపిస్తూ ఆపెద్దమనిషి నోట మరో మాట రాలేదు

పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా, మగడి పిరికి గుండెని లోబరచుకోటానికి దిరుసైన తన బాహ్య సౌందర్యం ప్రయోగించింది వగలాడి వెండీ మరోసారి మంచులో మంటలా చల్లారిపోయారు శంకరరావు కోపావేశాల్ని తన కృత్రిమ వాంఛలకి తాకట్టుపెట్టి, జవరాలి సరసన సద్దుమణిగి ముసుగు తన్నుతూ?

★ ★ ★ ★ ★

శంకరరావు వార్డ్ రౌండ్‌కి బయలుదేరారు వుదయం ఎనిమిదిన్నరకే పరివారమంతా ఆయన కోసం వార్డులో ఎదురు చూస్తూ వుండటం పరిపాటి కాని ఆరోజు మాత్రం అంతవరకూ ఎవరూ రాలేదు. బయట విపరీతంగా మంచు కురిసి చాలా రోడ్లు బ్లాక్ అయిపోటంతో

సిస్టర్ డయానా రేచల్ మాత్రం పేషెంట్ల రికార్డులు తినుబండారాలు కాఫీ, టీ వగైరా సరుకులూ సిద్ధం చేసుకుని కూర్చుంది ఎప్పటిలా

గుడ్ మోర్నింగ్ రావ్ హౌ ఆర్ యు

అయామ్ ఓకె హౌ ఆర్ యు సిస్టర్ డయనా

ఫైన్ అయ్ గెస్

గుడ్ అంటూ చుట్టూ చూసి తన సిబ్బంది ఎవరూ కనిపించకపోవటంతో కాస్సేపు అంత కంగారు కనబరుస్తూ– మై గుడ్‌నెస్ ఏయ్ అయ్ టూ ఎర్లీ ఆర్ వాట్ అన్నారు శంకరరావు


అబ్బే లేదే మీరు రైట్‌టైమ్‌కే వచ్చారు ఆలస్యమంతా మిగతా వాళ్లదే ఈరోజు మైండ్ యు వుయ్ కాంట్ బ్లేమ్ దెమ్ విపరీతంగా స్నోపడ్తుంటే యింట్లో వెచ్చగా కూర్చోవాలని ఎవరికి మాత్రం అనిపించదు చెప్పు అయ్ హేట్ డ్రయివింగ్ యిన్ స్నో నిన్న నాకారు స్కిడ్ అయ్యి ముందంతా డేమేజ్ అయ్యింది అదో దండ పొంతన్ల అనవసరపు ఖర్చు హెల్త్‌బోర్డు నష్టపరిహారం చెల్లిస్తుందా ఏమన్నానా వాతావరణం యిలా వున్నప్పుడు పెంచ్‌లీవ్ పెట్టి హాయిగా యింటి దగ్గర రెస్ట్ తీసుకుంటే ఏ గొడవా వుండదు కాలక్షేపానికి కబుర్లు చెప్పింది డయానా. శంకరరావు అశ్రద్ధగా యింకేదో ఆలోచిస్తున్నారని కనిపెట్టి కూడా

అన్నట్టు నిన్ను ఏదో అడగాలనుకున్నాను ఏం టబ్బా అది అంటూ క్షణకాలం ఏదో గుర్తు తెచ్చుకోవటానికి ప్రయత్నించినట్లు నటిస్తూ – ఆ అయ్‌గాట్ యిట్ మొన్న డిస్కో పార్టీ బాగా జరిగిందా అని అడిగారు శంకరరావు అవకాశం వదలకుండా

ఏ పార్టీ

అదే వెండీ నువ్వూ కలిసి వెళ్ళారు కదా ఏదో డిస్కో పార్టీకి

ఓ యు మీన్ దట్ పెన్సపార్టీ దట్ వజ్ ఆల్‌రైట్ అంది డయానా డాంబికంగా



# మంచుటెండలో మంచు బొమ్మలు

చూస్తుంటే నువ్వా పార్టీకి వెళ్ళినట్టులేదె ఖండించారు శంకరరావు కవ్వించి నవ్వుతూ.

ఎందుకట అంత అనుమానం ..'' అంది డయానా అతిశయంగా

"అదే.. ఏ పార్టీయో నీకు అసలు జ్ఞాపకం లేకపోతేను..''

డయానా వాడి చూపులికి, వేడినవ్వుకీ తట్టుకోలేక కాస్త వెనక్కు తగ్గారు శంకరరావు మాటలు సర్దు కుంటూ.

"నా మతిమరుపు సంగతి నీకు బాగా తెలుసుగా... అందులో యిలాంటి చిన్న చిన్న సిల్లీ విషయాలు నాకు అసలు గుర్తుండవు మరి...'' అంది మాటలు విరిచి వెటకరించి సమయస్ఫూర్తి ప్రకటిస్తూ

డయానా తన నుంచి ఏదో దాయటానికి ప్రయ త్నిస్తోందని ఆయన పసికట్టక పోలేదు.

'చాలా లేట్ అయినట్టుంది ఆ రాత్రి మీరు యింటికి వచ్చేసరికి.. "అన్నారు సౌమ్యంగా, ఆ రంగ దొరసాని నుంచి యింకేదో రహస్యంగా రాబట్టాలన్న ప్రయత్నంలో.

"అబ్బే లేదే ... నేను త్వరగానే యింటికి వచ్చే శాను.. మర్నాడు డ్యూటీకి రావాలి కదా నేను అదృష్టవంతురాలు. మీ అర్ధాంగికి ఆగొడవ ఏమీ లేదుమరి" వ్యంగ్యంగా నవ్వింది డయానా.

"అయ్‌సీ . అయితే వెండీ నువ్వు కలిసి రాలే దన్నమాట"

"వెండీ సంగతి నీకు తెలుసుగా ...ఆమె ఎప్పుడూ అంతే పార్టీలంటే పంచప్రాణాలు మరి మీ ఆవిడకి.. "

డయానా మాటలు ఆయన అంతరాళాల్లో ప్రతి ధ్వనిస్తూ ఎనలేని ఆందోళన చెలరేపాయి, ఎంగిలి పడ్డ ఎదలో .

ఇంగ్లాండ్‌లో డిశంబరు మాసంలో, ఎండన్న మండిపడకపోయినా, విచ్చలవిడిగా ఎండ కాయటం అన్నది కాస్త వింతగానే వుంటుంది మరి శీతల వాయువులికి అలవాటు పడి అతి దట్టమైన దుస్తులు ధరించే దొరలకి ఎక్కడలేని పండగ చేస్తూ సూర్యాస్తమయమేకాదు, సూర్యోదయం కూడా సర్వ సాధారణంగా కనిపించని యింగ్లాండ్‌లో మసక చీకటికి చక్కగా అలవాటు పడ్డ ఆంగ్లేయులు – సూర్యుడు అస్తమించని దేశం మాది' అని డాంబికాలు పలకటంలో మాత్రం వింతేమీ వుండదు. లేని గొప్పలు చెప్పుకుని దేశాలు దోచటం యింగ్లీష్ ప్రజలకీ, ఆత్మవంచన చేసుకుని దగాపడటం బ్రిటిష్ పాలన చవిచూచిన ప్రపం చంలో ఎందరో పౌరులికీ అనాదిగా అలవాటే మరి?

అలాంటి అరుదైన రోజుల్లో ఒకరోజు సూర్యుడు రోజంతా పరిపూర్ణంగా ప్రకాశిస్తూ యింగ్లాండ్‌ని ఏలి కాస్త అలిసి ఎర్రబడ్డ సాయంసమయం అది అందుకే అతిపల్చటి షిఫాన్ జార్జెట్ గౌను ధరించి అపురూపంగా ముస్తాబై కూర్చుంది ముగ్ధమోహిని వెండీ యింటి యజమాని కోసం ఎదురు చూస్తూ

మధ్యాహ్నం క్లినిక్‌లో ఓ పది మంది పిచ్చివాళ్ళని పరీక్షించి విసిగి వేసారిపోయి యింటి ముఖం పట్టారు శంకరరావు చిరాకుగా.

గుమ్మంలోకి ఎదురు వెళ్ళి వున్నట్టుండి వాటేసు కుంది విభుడ్ని, మెడ చుట్టూ చేతులు మెలివేసి ముద్దులు వరదలో ముంచేస్తూ.

వెండీ దండయాత్రకి తట్టుకోలేక అయో మయంగా చూస్తూ నిలబడిపోయారు శంకరరావు అప్పుడే చెక్కిన ఆర్టిఫిషియల్ అజంతా శిల్పంలా.

"ఆల్‌రైట్ డార్లింగ్ ఏమిటి విశేషం..." అన్నారు తమాయించుకుంటూ.

"చాలా పెద్ద విశేషమే మరి చెప్పుకోవాలంటే..." మొదటిసారిగా వెండీ మొండి ముఖంలో కాస్తంత ముద్దులొలికే, బిడియం మెరిసి మాయమయ్యింది. "లోపలికి వెళ్ళి మాట్లాడుకుందామా..." మృదువుగా చేతులు విడిపించుకుని శాంతంగా శలవిచ్చారు, ఆ విశేషం ఏమిటో అంతుపట్టక ఆసక్తిగా చూస్తూ.

"ష్యూర్" అంటూ ఎర్రపూల గౌనుకి జతగా వేసు కున్న మెరూన్‌రెడ్ హైహీల్స్‌ని లయబద్ధంగా చప్పుడు చేయిస్తూ వళ్ళు అదిరేలా వయ్యారం వలకబోస్తూ ముందుకి నడిచింది వెండీ.

శంకరరావుగారి మనసు పట్టుతప్పింది మళ్ళీ మాయలేడి వన్నెలు ఎగసి పడుతుంటే తన బంగా రంలో కల్తీ వుందని తెలిసినా ఏ పెంటకుప్ప మీదో విసిరి పారేయాలనుకోడు మానవుడు. తగిన రొక్కం దక్కితే ఎవరికైనా అంటగట్టాలి అనుకోటం మానవ నైజం, అతిసహజం. అందులో ఆశ్చర్యం ఏమీలేదు, అధర్మం అంతకంటే లేదు.

ఎందరో తిండిలేక మాడుతున్నారని బెంగపడి తను తిండి మానేస్తే వచ్చే నష్టం ఎవరికి. అందుకే అర్జునుడికి 'ఆపద్బాంధవుడు క్రిష్ణమూర్తి అంతగా నొక్కి చెప్పాడు ఓ నగ్నసత్యాన్ని ఆనాడే – 'ముందు స్వధర్మం చూసుకో– పరధర్మం గురించి.తరువాత ఆలోచించు' అని. అది మహాధర్మమో మహోన్నత మర్మమో ఆ మహానారాయణుడికే తెలియాలి కాని కలియుగ మానవాళి మాత్రం భగవంతుడి సందే శాన్ని శుభ్రంగా మలిచి స్వధర్మం బదులు స్వలా భాన్ని పెట్టింది ఆచరణలో? ఈస్వార్ధమే ఓ కార్చిచ్చై మానవ ప్రగతిని లోలోన దహించి వేస్తోంది నివురుగప్పిన నిప్పై రగులుతూ. ఏదో ఒకరోజు ఆ బడబాగ్ని బ్రద్దలు కాకమానదు మరి!?

లాంజ్ స్వీట్‌లో చతికిలబడి యిల్లాల్ని వడిలో యింపుగా కూర్చోపెట్టుకుని వీపు నిమురుతూ –""యిప్పుడు చెప్పు అసలు కధేమిటో" అన్నారు.

ఏ పిక్నిక్ పార్టీకో, 'ఆక్స్‌ఫామ్‌కి దానధర్మం చేయటానికో అర్జెంటుగా డబ్బు కావాలని

అడగటానికే ఈ టక్కులు. టిక్కులు పలకబోస్తోంది పగలాడి అని అపోహ పడ్డాడు ఆమహాశయుడు

ప్లీజ్ . నవ్వకేమరి.." చెంపలు ఎరుపెక్కేలా సిగ్గుపడింది చూడామణి

"ఆల్ రైట్..."

అతినిదానంగా తిలకిస్తూ అలివేణి పురాణం ఆలకించారు శంకరరావు.

"వెరీ హేపీ న్యూస్ ..."

" ........ "

"నువ్వు ఎంత ఆనందపడ్తావో చెప్పలేను.

"ఏమిటాయ్ ఈ క్రైమ్‌త్రిల్లర్... అసలు సంగ తేమిటో చెప్పు.. "

"చెప్పమంటావా...."

"నీదే ఆలస్యం. .." పరిహాసంగా నవ్వారు.

"అయ్ తింక్ అయామ్ ప్రెగ్నంట్...' వున్నపళంగా శ్రీవారి మీద వాలిపోయింది.

ఆ అపురూపసుందరి అమాంతంగా వేయి ఏను గుల బరువు తూగుతున్నట్టు భారంగా ఫీల్ అయ్యారు శంకరరావు పాపం, ఆ సంబరపాటులో.

"ఏమిటన్నావ్..." నమ్మలేక రెట్టించారు.

"ఏమన్నానా... నీ విరహప్రతాపం నా మీద బాగానే ప్రయోగించావు .. అదంతా ఫలించే రోజు వచ్చింది యిన్నాళ్ళకి... అంటున్నాను' అంది వత్తి పలు కుతూ.

శ్రీవారి చెంపల్ని చిరుముద్దులతో సింగారిస్తూ.

"రియల్లీ...వాట్ ఎ వండర్ ఫుల్ న్యూస్ డార్లింగ్ .." పైకి హుషారుగా వుండటానికి ప్రయత్నిస్తున్నారే కాని శంకరరావుగారి మనస్సులో మాత్రం ఎనలేని సంచలనం ఏర్పడింది అప్పటికే.

మబ్బుల తెరలు దోబూచు లాడుతూ పెను తుఫానుకి స్వాగతం పలికినట్టు, చిరుగాలి బలం పుంజుకుంటూ పెనుగాలికి తొలి పలుకు పలికి నట్టు, ఆయన అంతరంగంలో ఓమూల పడి వున్న అసూయని తట్టిలేపింది అనుమానం

"నాకెంత గర్వంగా వుందో తెలుసా .. నేను తండ్రిని కాబోతున్నాను..." ఆనందాతిశయాలు తెచ్చి పెట్టు కుని ఛాతీ ఎత్తి చూపించారు శంకరరావు.

"ఎస్ డార్లింగ్... అయ్ టూ... రియల్లీ ప్రౌడ్ ఆఫ్ యు...' అంది వెండీ, ఎగసిపడే గుండెల్లో దాగలేక అవస్థపడ్తోన్న అందాలలో అర్ధనారీశ్వరుడి ముడతలు పడ్డ ముఖాన్ని మృదువుగా హత్తుకుని తనని తాను మైమరచిపోతూ

అది భర్త మీద ప్రేమో, తల్లి కాబోతున్నానన్న తృప్తో, మనసు ఎక్కడో చిక్కుకోటం వలన కలిగిన వులికిపాటో ఆ భగవంతుడికే తెలియాలి. శంకరరావు మాత్రం ఆ శృంగార సాగరంలో ఈది తేలలేక నిండా మునిగిపోయారు, మెదడులో మెదులుతోన్న సందే హాల్ని ఆ ఆహ్లాదంలో సమాధి చేసి ఆదమర్చి హాయిగా కళ్ళు మూసుకుంటూ?

(ఇంకా ఉంది)

## పెద్దకథ

# మంచుటెండలో మరబొమ్మలు

## సాయి రమేష్ (రాధ)

**(గత సంచిక తరువాయి)**

పెద్దపార్టీ యివ్వాలని పట్టుపట్టింది వెండీ. కాదనలేకపోయారు శంకరరావు. డేవిస్‌నీ, మార్గరెట్‌నీ యిలా ఎంతో మంది యింగ్లీష్ స్నేహితుల్ని బహుకాల పరిచయస్థుల్ని, అవసరమనుకున్న తెలిసిన వాళ్లనీ – ఒకర్నేమిటి ఓ యిరవై ముప్పై మంది అతిథుల్ని ఆహ్వానించారు మొత్తానికి. ఆర్భాటంగా కార్డులు అచ్చువేయించి అందరికీ పంపుతూ.

వెండీ కూడా అవకాశం వదులుకోకుండా గుర్తున్న పాతస్నేహితుల్ని, తనకి ఎంతో అవసరమనుకున్న తోడబుట్టువుల్ని, తనతోడు నీడల్ని యిలాంటి ఓ పది పదిహేను మందిని పిలిచింది.

ఆఖరికి ఆ రోజు రానే వచ్చింది.

లైట్ బ్రౌన్ త్రీపీస్ సూట్ ధరించి, ముచ్చటగా, ముద్దు గులాబీ పువ్వు ఒకటి కోటుకి ఎడం ప్రక్క పై భాగంలో ఓ వెండి సూదితో నిలబెట్టి హుందాగా లాంజ్‌లోకి వచ్చారు శంకరరావు, స్నేహితులకి స్వాగతం చెప్పటానికి సిద్ధమవుతూ. షెర్రీలు, బీర్లు దగ్గర నుంచి అతి ఖరీదైన షాంపైన్, కోనియాక్ ద్రావకాలు, స్కాచ్ విస్కీలు, నెపోలియన్ బ్రాండీలు, వోడ్కాలు ఒకటేమిటి నానా దేశాల నాణ్యమైన మత్తుపానీయాల్ని వరసగా నిల బెట్టించారు ఓ పెద్ద విక్టోరియన్ బల్లమీద అతిథులకి కనువిందు కలిగించేలా.

వెండీ కూడా చూడ ముచ్చటగా ముస్తాబై దిగింది. పై అంతస్థునుంచి.

గుండె పై భాగంలో మిల మిలా మెరుస్తున్న బంగారు వన్నెలు, వంపులు దాచలేక అవస్థ పడుతున్న పసుపు పచ్చ రంగు ఈవినింగ్ డ్రస్‌లో అత్యంత ఆకర్షణీయంగా కనిపించినా, అర్ధాంగి అంత మందిలో విచ్చలవిడిగా తన బాహ్య సౌందర్యాన్ని ప్రదర్శిస్తూ నిలబడబోతున్నందుకు ఆ పెద్ద మనిషి మనసు మాత్రం తీవ్రంగా నిరసించింది. అయినా పల్లెత్తు మాట అనలేదు శంకరరావు భార్యగా స్వీకరించాక తప్పుతుందా...ఆ మాత్రం సర్దుకోకపోతే ఎలా చెప్పు!– అంది మొండి పట్టులు గిట్టని ఆయన మంచితనం.

వెండీని దగ్గరకు తీసుకుని తనివితీరా పెదవులు చుంబించి, ప్రేమ చూపిస్తూ.

"ఈ అందాల బాల నా సొంతం కావటం ఏనాడో నేను చేసుకున్న అదృష్టం సుమా" అన్నారు శంకరరావు. కన్ను చెదిరించే ఆ కోమలాంగి అందాలకి తట్టుకోలేక, మరింత గట్టిగా వాటేసుకుని పొగడ్తలతో ముంచెత్తుతూ.

"కమాన్ డార్లింగ్... డోంట్ బి సిల్లీ... దిసీజ్ నాట్ ది టైమ్ ఫర్ రొమాన్స్..." అంటూ ఆయన్ని దూరంగా తోసి లాంజ్ మిర్రర్ ముందు నిలబడి సింగారం సరిచేసుకుంది.

"ఏం చేశావో చూశావా...బ్లష్ అంతా చెరిగి పోయింది. మై గుడ్‌నెస్... మీ మగాళ్లు అంతా యింతే... మొద్దు మనుషులు..." సున్నితంగా దెప్పిపొడిచింది వెండీ.

చిన్నబుచ్చుకుంది శంకరరావుగారి చంచల మనసు.

ఎప్పటికప్పుడు ఎదలో అంకురిస్తున్న అనుమాన పిశాచాన్ని అంతరింపచేయాలని ప్రయత్నిస్తున్నారే కాని, ఆ వయ్యారి భామ వెండీ మాత్రం అది సాధ్యం కానివ్వడంలేదు. వెనువెంటనే, సూటిపోటీ మాటలు ప్రయోగించి ఆయన గుండెల్ని పిండిచేస్తూ.

అయినా తమాయించుకోగలుగుతున్నారు. వచ్చి వాళ్ల రోగాలు కుదర్చటంలో ఎనలేని ప్రావీణ్యత గడించిన ఆ సుప్రసిద్ధ సైకియాట్రిస్ట్ తన మనసుకి, మెదడుకీ పట్టే చెదగింపుని ఎప్పటికప్పుడు వదిలించుకుంటూ.

పుట్టించుకునే వాళ్లకి గ్రీటింగ్ కార్డులు, పుట్టబోయే బిడ్డకి స్లీపింగ్ బేగ్‌లు పెరిగి పెద్దయ్యాక ఆడుకోవటానికి పెద్ద ఆటబొమ్మలు, యిలా ఎన్నెన్నో చిల్లర కానుకలు పట్టుకుని సొగ్గా దిగారు సాయంత్రం ఆరింటికి అతిథులంతా, ఒకరి తర్వాత ఒకరు వస్తూ, కరచాలనం కోసం కుమ్ము లాడుకోకుండా సింహద్వారం దగ్గర వచ్చిడిగా క్యూకట్టి బ్రిటిష్ సాంప్రదాయాల్ని బుద్ధిగా పాటిస్తూ.

ఆడంబరంగా అందరినీ పలకరిస్తూ, కేటరింగ్ బాయస్ ట్రేలో పెట్టుకుని తెచ్చియిస్తున్న మత్తుపానీయాల గ్లాసుల్ని స్వయంగా అతిథులకి అందిస్తూ ఎంతో హుషారుగా తిరుగుతోంది వెండీ.

అయినా ఆమె చూపులు మాత్రం ఎవరికోసమో జాగారం చేస్తూనే వున్నాయి. వుండి వుండి వీధి గుమ్మం వైపు నిముషాలపాటు నిశ్చలంగా నిలిచిపోతూ ఇల్లాలి ఎదురు చూపుల్ని పట్టించుకునే స్థితిలో లేరు ఆ యింటి యజమాని. ఎందరో పెద్ద పెద్ద దొరలు, పేరుప్రఖ్యాతులున్న వకీళ్ళు, రాజకీయవేత్తలు పలుకుబడి వున్న లేబర్ పార్టీ ఎమ్.పి. కూడా వచ్చారేమో చాలా సందడి చేయాల్సి వచ్చింది ఆయన. వాళ్ళతో పాటు తనతోటి వైద్య నిపుణులు, బాగా పరిచయం వున్న డయానా రేచల్ లాంటి సీనియర్ నర్సులు కూడా రావటంతో ఆయన వుబ్బి తబ్బిబ్బయ్యారు వాళ్ళ అవసరాలు తీరుస్తూ.

అంతమంది దొరల మధ్య పాలరాతికొలనులో నల్లరాతి ఫౌంటెన్ బొమ్మలా తెల్లరంగు బోర్డర్‌తో దగదగలాడుతున్న నల్ల సేటిన్ గౌన్ వేసుకుని దిగింది మార్గరెట్ ముద్దుల మగడు డేవిస్ లాయిడ్‌ని వెంటేసుకుని.

గుమ్మంలో నిలబడి స్వాగతం పలుకుతున్న శంకరరావుగారి దగ్గరకు వచ్చి, తెచ్చిన గిఫ్ట్ పేకెట్ అందిస్తూ – "కంగ్రాట్యులేషన్స్ రావ్" అంది మార్గరెట్ చిన్నగా నవ్వుతూ.

"ఇప్పుడు ఇవన్నీ ఎందుకు చెప్పండి....బహుమతి తెమ్మని చెప్పలేదే నేను..." అన్నారు మొగమాటపడుతూ.

"తెమ్మంటే తెచ్చింది బహుమతి ఎలా అవుతుంది...." మాట విరిచింది మార్గరెట్.

"ఎవరిని కోరుకుంటున్నావ్...కొడుకునా కూతురినా..." ఛలోక్తి విసిరాడు డేవిస్. మార్గరెట్ మధ్యలో అందుకుంది "నా వుద్దేశంలో కూతురైతేనే మంచిది... యిల్లు కాస్త కళకళలాడుతుంది... పెద్దయ్యాక కన్నవాళ్ళ మీద కాస్త మమకారం చూపుతుంది" అని వెటకారంగా నవ్వుతూ.

"టేక్ నో నోటీస్ ఆఫ్ హెర్ మై ఫ్రెండ్... ఆడవాళ్ళు ఎప్పుడూ అంతే..అన్నిటిలో వాళ్ళదే పైచేయి కావాలంటారు" డేవిస్ అడ్డుపడి ఆదుకున్నాడు ఆయన్ని, మితి మీరుతున్న మార్గరెట్ విమర్శ నుంచి.

"కమాన్ డార్లింగ్...లెట్ అజ్ హేవ్ సమ్ డ్రింక్" అంటూ భార్య భుజం చుట్టూ చేయి వేసి బలంగా ముందుకు లాక్కొని వెళ్ళాడు డేవిస్ అక్కడ నుండి. ఎనలేని మూగవేదన అనుభవించారు రావుగారు కదలి వెళ్తున్న దంపతుల వైపు యిబ్బందిగా చూస్తూ, కోపాన్ని కంఠంలో దిగమ్రింగుకుంటూ.

వెజిటబుల్ సలాడ్స్, క్రీమ్ కేక్స్, బీఫ్ కర్రీ, పసందైన పోర్క్ 'ఫ్రై'లు యిలా రకరకాల ఆంగ్లేయ వంటకాలు తయారు చేయించింది వెండీ.

ఎదురు చెప్పి వాదించే ఓపికలేక కట్టుకున్న యిల్లాలి వంటల పట్టీకి కట్టుబడ్డా శంకరరావు మాత్రం తన జాతి పరువుప్రతిష్టలు నిలబెట్టటానికి అన్నట్టు సౌతాల్ నుంచి ఓ అయిదారు కె.జీల భారతీయ తినుబండారాలు తెప్పించి పెట్టారు ప్రత్యేకంగా మరో యిరవై ముప్ఫై సీసాల స్వచ్ఛమైన జర్మన్ వైన్ కూడా పోయించి అతిథుల దాహం కూడా తీర్చారు చేసిన సత్కారంలో ఎటువంటి లోటు రానివ్వకుండా చూస్తూ.


చివరికి పార్టీ పతాక సన్నివేశం చేరుకుంది రాత్రి పదిన్నర ప్రాంతంలో. అతిథులు ఒకరి తరువాత ఒకరు బై బై చెప్తూ ఒబ్బిడిగా యింటి ముఖం పడుతున్నారు.

"ఆఖరికి నీ కోరిక నెరవేరోతుంది రావ్...భారతి కాకపోతే యింకొకరు... ఎవరైతేనేమి నిన్ను తండ్రిని చేస్తున్నారు...అయామ్ వెరీ హేపీ...." అంది మార్గరెట్ దగ్గరకు వచ్చి శంకరరావుగారిచెవిలో వినీ వినిపించనంత మెల్లగా వెటకరిస్తూ.

తెల్లపోయారు ఆయన. తేరుకుని సమాధానం యిచ్చే లోపల డేవిస్ సమీపించాడు వాళ్ళని –

"థేంక్స్ రావ్ ... యిట్ వజ్ ఎ వండర్‌ఫుల్ ఈవినింగ్..." అభినందిస్తూ తనకు తెలియకుండానే మరోసారి ఆదుకున్నాడు ఆ ఆప్తమిత్రుడ్ని యాంత్రికంగా గుడ్ బై చెప్పి యిద్దర్నీ బయటకు సాగనంపారు శంకరరావు. వీడ్కోలు చెప్తూ మార్గరెట్ చూసిన చులకన చూపులు కలతపడ్డ ఆయన మనసుని మరింతకెలికాయి. తనని తాను సమాధాన పరచుకోలేక చైతన్యశిల్పంలా ప్రాన్పడి వీధి గుమ్మంలో నిలబడిపోయారు శంకరరావు, కొన్ని క్షణాలు ఎటో శూన్యంలోకి చూస్తూ. ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ?

*     *     *     *     *



అందరూ వెళ్ళాక అలసట తీర్చుకుంటూ సిటింగ్ రూమ్‌లో కూర్చుని స్కాచ్ విస్కీ సేవిస్తున్నారు శంకరరావు. బేరీమన్లో పాడిన బెర్ముడా ట్రయాంగిల్ అన్న పాటతో ప్రారంభమైన ఎల్. పి. పెట్టుకుని వింటూ. సద్దుమణిగి నిర్మలంగా వుంది యింట్లో వాతావరణం. సన్నగా తియ్యగా వినిపిస్తున్న సంగీతంతో ఆదొకరకమైన ఆహ్లాదం సృష్టిస్తూ. విస్కీ మహిమతో ఆయన కళ్ళు మూతలు పడ్డాయి కొన్ని నిముషాలకే.

సోఫాలో చెయిర్ కాళ్ళు చాపుకుని ఆదమర్చి సేద తీర్చుకున్నారు శంకరరావు చాలాసేపు. రికార్డు ఆగిపోగానే మెలకువ వచ్చింది ఆయనకి. ఇంట్లో ఎటువంటి అలికిడీ వినిపించకపోవడంతో వింతగా ఫీల్ అయ్యారు. 'చడీ చప్పుడూ కాకుండా ఏం చేస్తుందబ్బా వెండీ...అలకపాన్పు అధిష్ఠించలేదు కదా కొంపతీసి' – అనుకుంటూ ఆతృతపట్టలేక లేచి మేడ మెట్లు ఎక్కారు మెల్లగా.

బెడ్‌రూమ్ గుమ్మం వరకూ వచ్చి తలుపు దగ్గర చటుక్కున ఆగిపోయారు శంకరరావు. కాలు కదప నివ్వకుండా కట్టిపాడేశాయి ఆయన్ని ముద్దుల యిల్లాలి మాటలు, క్షణకాలం.

అయామ్ రియల్లీ అప్‌సెట్ ఎ బౌట్ యిట్.... డార్లింగ్ రమ్మని మరీమరీ చెప్పాను... మర్చి పోయావా... నువ్వు రాకపోటంతో నా హుషా రంతా చచ్చిపోయింది..."

## మండుటెండలో మంచు బొమ్మలు

మతిపోయిన మనిషిలా పదుకుగా మేడ దిగి తన ఆఫీసు గదిలోకి వెళ్ళారు. అతినెమ్మదిగా ఎక్స్‌టెంషన్ ఫోన్ ఎత్తి, మౌత్‌పీస్ ఒక చేతితో మూసిపట్టుకుని అతిరహస్యంగా ఆలకించారు కమలాక్షికలాపాలు.

"డార్లింగ్ అయ్‌మిస్ట్ సి యు...నాకు బెంగగా వుంది" వెండీ నివేదించుకుంటోంది. కర్ణకఠోరంగా వినిపిస్తున్నాయి యిల్లాలి విరహ నిట్టూర్పులు ఆయనకి.

"ష్యూర్ హనీ... ఎనీటైమ్...ఎనీవేర్..." బుజ్జగించింది ఫోన్‌లో ఓ బలమైన కంఠం.

శంకరరావుగారి మనసు చివుక్కుమంది.

"వీలు చూసుకుని ఓసారి యింటికి రాకూడదూ ...." వెండీ స్వరం వింతగా మెలి తిరిగింది వర్ణించ లేని స్నేహాభిమానంతో.

"నీకేమైన మతిపోయిందా... సరాసరి యింటికే... డోంట్ బి సిల్లీ..." బెదిరాడు ఫోన్‌లో బుల్లోడు.

శంకరరావుగారి కళ్ళు ఎరుపెక్కాయి. కోపంతో ఆయన ముక్కుపుటాలు బుసలు కొట్టాయి. ఆగ్రహాన్ని అదుపులో పెట్టలేక అవస్థపడ్డాడు ఆ పెద్దమనిషి.

"రావుకి తెలుసు నువ్వు యిక్కడే వుంటున్నా వని...." విలిపిగా నవ్వింది వెండీ.

"మైగాడ్...అయితే అంతా తెలుసన్నమాట మీ ఆయనకి..." ఆతృత ధ్వనించింది అవతలి కంఠంలో.

"యిప్పుడేమిటి... ఎప్పుడో పెళ్ళయిన కొత్తలోనే పసికట్టి వుంటాడు...అయినా భయపడక్కర్లేదు... రావుకి నేనంటే పంచ ప్రాణాలు... పైగా మా యిద్దరిదీ అతిసహజమైన ప్రేమాయె... యునో వాట్ అయ్ మీన్ డోంట్ యు? అంచేత మా మధ్య అపోహలకీ, అపార్థాలకీ అసలు చోటులేదు.... అర్థమయ్యిందా మైడియర్ కజిన్...." వ్యంగ్యంగా నవ్వింది వెండీ:

"కజినా... ఈ కొత్త బంధం ఎప్పటినుంచి..." ఫక్కున నవ్వాడు ఫోన్‌లో చిన్నోడు.

"అన్నట్టు యిది మరో కధా... లేక అసలు కధలో అనుకోని మెలికా...."

"అది కాస్తా చెప్పేస్తే అసలు కధలో సస్పెన్స్ ఏముంటుంది...వెయిట్ అండ్ సి డార్లింగ్...విల్ యు?"

"ఆల్‌రైట్ మై స్వీట్ కజిన్...యిప్పుడు చెప్పు యింటికి ఎప్పుడు రమ్మంటావో"

"కంగారుపడకు...నేనే ఫోన్ చేస్తాను వీలు చూసుకుని...."

"ష్యూర్...బై నాట్...ఏయ్ లిసెన్...కడుపులో పెరుగుతోంది ఎవరంట ఆడా..మగా..."

"ఇంకో ఏడు నెలలు ఓపికపడితే ఎవరయ్యిందీ కచ్చితంగా నీకే తెలుసుంది"


# రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి

**PHILLIPS (INDIA) announce this Sales Promotion Plan to popularise their products.**

**1వ బహుమతి** యెజ్డి మోటారు సైకిలు లేదా రు. 13,000 నగదు.

**రెండవ బహుమతులు** కలర్ టీవి లేదా రు. 9,000 నగదు ఒక్కొక్కటి.

**మూడవ బహుమతులు** • తగ్గింపు ధర రు. 500/-కు మూడు స్పీడ్‌లుగల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు./ OR TAPE RECORDER

• తగ్గింపుధర రు. 325/-కు రెండు స్పీడ్‌లుగల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు.

• తగ్గింపుధర రు. 225/-కి రెండు బ్యాండ్‌ల ట్రాన్సిస్టర్‌లు. OR TWO-IN-ONE AT REDUCED RATE RS. 900/-

ఈ క్రింది మూడు లైనులలో మేము పదకొండునుంచి 19 వరకు అంకెలను. ఎటునుంచి కూడినా మొత్తం నలభైఅయిదు వచ్చే విధంగా ఉపయోగించాము

| | | |
|---|---|---|
| పన్నెండు | పదిహేడు | పదహారు |
| పంథొమ్మిది | పదిహేను | పదకొండు |
| పద్నాలుగు | పదమూడు | పద్దెనిమిది |

మీరు చేయవలసినది :. అదే విధంగా మీరు పన్నెండు నుంచి ఇరవై వరకు అంకెలను మూడు లైనులలో ఎటు వైపు నుంచి కూడినా నోరే నలభై ఎనిమిది వచ్చే విధంగా ఉపయోగించవచ్చును ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి




మీ ఎంట్రీలను, తెల్లకాగితం పైన, లేదా పోస్ట్ కార్డు పైన ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రం వ్రాసి 15 రోజులలోగా పంపించండి. ఎక్కువ మంది ఎవరికి ఎంట్రీ చేసుకుంటారో దానిని బట్టి కరెక్టు పరిష్కారాన్ని నిర్ధారిస్తారు. ఆ వారంలో అందిన కరెక్టు ఎంట్రీలు ఆధారంగా ప్రతి వారం తగ్గింపు ధరలకు బహుమతులను యిస్తారు. విజేతలకు పోస్ట్ ద్వారా తెలియజేస్తారు. జడ్జీల నిర్ణయం తుది నిర్ణయం. అన్ని వివాదాలు ఢిల్లీ న్యాయస్థానాల పరిధిలోనికి వుంటాయి.

**PHILLIPS (INDIA) (TL)**

**POST BAG NO. 4, PATEL NAGAR NEW DELHI-110008**



"అవుననుకో... నాకు మాత్రం పాపయితేనే యిష్టం...."

"రావుకి మాత్రం కొడుకే కావాలంట..."

"ఓ... వెల్....యింటి యజమాని కంటే ఎక్కువ కాదుగా ఈ కజిన్ – అయ్ విష్ హిమ్ లక్..." పగలబడి నవ్వాడు ఫోన్‌లో దొరబాబు.

పౌరుషంతో పళ్ళు పటపట లాడించారు శంకర రావు యిల్లాలి సరస సల్లాపాలు సహించలేక.

ఆయన గుండెల్లో అగ్నిగుండాలు భగ్గుమన్నాయి. దగాచేసే వాళ్ళని దగ్ధం చేయటానికి మానవుడు అనాదిగా చేసే ప్రయత్నం మాటువేసి కాటు వేయటం. ఆ క్షణం శంకరరావుగారి వూహల్లో విజృంభించింది అదే పగా, ప్రతీకారం!

★ ★ ★ ★ ★

కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చుని రోయల్ కాలేజ్ ఆఫ్ సైకియాట్రిస్ట్స్ రాసిన ఏన్యుయల్ రిపోర్ట్సు చదువు కుంటున్నారు శంకరరావు.

రిసెప్షనిస్ట్ రింగ్ చేసింది – "డాక్టర్ శ్రీనివాస్ ఈజ్ వెయిటింగ్ ఫర్ యు" అంటూ..

"ఏ..శ్రీనివాస్" అసఘనం ధ్వనించింది ఆయన గొంతుకలో. అంతకుముందు ఓ అరగంట పైగా స్కిజోఫ్రెనిక్ దొరబాబు ఒకరు ఏకరవు పెట్టిన స్వీయ చరిత్ర విని విని విసిగివేసారిపోయారేమో, ఆ ఫోన్‌కాల్‌తో మరింత వెర్రెక్కిపోయారు శంకరరావు. మొద్దుబారిన వెదడుకి కలిగిన విశ్రాంతి భంగం భరించలేక చిరాకు చెందుతూ

"హేంగ్ ఆన్ అయ్ విల్ పుట్ యు త్రూ టు హిమ్" అంటూ ఫోన్ డాక్టర్ శ్రీనివాస్‌కి అందించింది ఆ దొరసాని దర్పంగా.

"హల్లో డాక్టర్ రావ్....నా పేరు శ్రీనివాస్... తెలుగువాడ్ని... ఈస్ట్‌బోర్న్‌లో జీరియాట్రిషియన్‌గా పని చేస్తున్నాను...మీకేమీ అభ్యంతరం లేకపోతే ఓ అయిదు నిముషాలు స్పేర్ చెయ్యగలరా ..నేను చాలా సంతోషిస్తాను మరి ..ఓ ముఖ్య విషయం మాట్లాడాలి మీతో...ప్లీజ్" ఏకరవు పెట్టాడు ఆ పెద్దమనిషి అసలైన సిసలైన అచ్చతెలుగులో పరిచయ వాక్యాలు ప్రారంభించి

"ఓ ష్యూర్...ష్యూర్..ప్లీజ్ డు కమిన్..." అగ్గగ్గలాడారు శంకరరావు ఆదరంగా ఆహ్వానిస్తూ

"థేంక్యూ...."

సెక్రటరీ దారి చూపిస్తుంటే శంకరరావుగారి సంస్థానంలోకి వేంచేశారు శ్రీనివాస్ చలాకీగా. ఓ దళసరి చిరునవ్వుతో దొరసానికి థేంక్స్ చెప్పి.

"రండి... రండి..." అంటూ తలుపు తీసి పట్టుకుని ఆయన్ని లోపలికి తీసుకువెళ్ళి కూర్చోపెట్టారు రావుగారు.

"నా రాకతో మీకేమీ యిబ్బంది కలిగించటంలేదు కదా" అన్నాడు శ్రీనివాస్. శంకరరావుగారిని పైనుంచి క్రింద వరకూ పరిశీలిస్తూ.

"నో..నాట్ ఎట్ ఆల్..."

"ముందుగా ఫోన్ చేసి ఎప్పాయింట్‌మెంట్ తీసుకుదామనుకున్నాను. కాని వీలు లేకపోయింది..." సంజాయిషీ చెప్పుకున్నాడు శ్రీనివాస్. శంకరరావు గారి చూపుల్లో కొట్టవచ్చినట్లు కనిపించిన నిరసన భరించలేక•

"దట్సాల్ రైట్ ... అదృష్టవశాత్తు ఈ రోజు క్లినిక్ అంత బిజీగా లేదు...పిచ్చి ప్రేమా చెప్పి పుట్టదుగా...మీకు తెలియందేముంది ఈ తెల్ల దొరల సంగతి" ఛలోక్తి విసిరాను అనిపించారు శంకరరావు బిగ్గరగా నవ్వుతూ మర్యాదకైనా ముసిముసి నవ్వు నవ్వలేదు శ్రీనివాస్. అన్య మనస్కంగా దిక్కులు చూశాడు. ఆయన అసలు కథ ఎలా మొదలు పెట్టాలో అర్థంగాక.

"కాఫీ తీసుకుంటారా" ఖంగించారు శంకరరావు. విషయం రాబట్టటానికి కాఫీ వంక పెట్టి

ఆయన మనస్ఫూర్తిగా ఆప్రశ్న అడగలేదు అని వూహించటానికి ఆట్టే శ్రమపడాల్సిన పనిలేక పోయింది శ్రీనివాస్‌కి.

"నో. థేంక్యూ.. అయామ్.. ఓ. కె" అంటూ కోటు జేబులోంచి ఓ కవరు తీసి నెమ్మదిగా, టేబిల్ మీద వుంచాడు ఆయన, శంకరరావుగారి చేతిక అందేలా ఏమిటది అన్నట్లు నుదురు చిట్లించి వుత్తరాన్ని, శ్రీనివాస్‌ని మార్చి మార్చి చూశారు శంకరరావు

"మీకు తెలీదేమో కాని. మీ బ్రదర్ యిన్‌లా రాము నేను బాల్యస్నేహితులం...ఒకే వీధిలో ఆడుకున్నాం. ఒకే బడిలో చదువుకున్నాం మరి...." అన్నారు శ్రీనివాస్ రవ్వంత చిరునవ్వు ముఖంలో రంగరించుకొని.

నిర్ఘాంతపోయారు శంకరరావు

"అలాగా..." ఏమనాలో తెలియని అయోమయంలో అవస్థపడ్డాడు ఆయన. తడబాటు కప్పిపుచ్చుకోటానికి తెరలాంటి పరహాసం ముఖానికి అడ్డు పెట్టుకుని.

"స్వయంగా తీసుకువెళ్ళి మీకు అందజేయమని ఈ కవరు నాకు పంపించాడు రాము....' మాటలు తెల్చేశారు శ్రీనివాస్

శంకరరావుగారి ముఖం పాలిపోయింది చెప్పలేని అవమానంతో


"మీకు చాలా వుత్తరాలు రాశాడంట కాని మీరు దేనికీ జవాబు యివ్వకపోటంతో కాస్త కంగారు పడ్తూ నాకు రాశాడు. మీరు ఎలా వున్నారో ఏమిటో ఒకసారి వెళ్ళి కనుక్కోమని. అన్నట్లు మీ భార్య

చనిపోయారట కదా ఈమధ్య. . అయామ్ టెరిబుల్ సారి టు హియర్ దట్.. " అన్నారు శ్రీనివాస్ సానుభూతి తెలియజేస్తూ శుష్కిస్తున్న శంకర రావుగారి చూపుల్లో సుడులు తిరిగింది శోకం.

"దట్సాల్‌రైట్...అండ్...థేంక్యూ ఫర్ యువర్ కన్సర్న్ .." బాధతో బొంగురుపోయిన గొంతుకలోంచి మాటలు పెగిలిరాక రెండు యింగ్లీష్ ముక్కలతో ఆ సమావేశానికి తుదిపలుకు పలికారు శంకరరావు.

శ్రీనివాస్ శలవు తీసుకుని వెళ్ళిన మరుక్షణమే కవరు చింపారు ఆయన కంగారుగా. అరరావు కాగితంలో చూడ ముచ్చటగా యిమడ్చబడ్డ అక్షరాల సందేశం యిది.

ఇటీవల బొంబాయిలో ఆంధ్ర సారస్వత పరిషత్తు 35 వ వార్షికోత్సవం జరిగిన సందర్భంగా పరిషత్తు తరపున 'పద్మ కావ్యశ్రీ' బిరుదు గ్రహీత డా. సి. వి. సుబ్బన్న ప్రసంగిస్తున్న చిత్రం. శ్రీయుతులు పూల కృష్ణస్వామిశెట్టి, బలరామచంద్ర, ద్యావరిశెట్టి వెంకటేశ్వర్ (ట్రస్టు చైర్మన్), శేర్ల శాయన్న (అధ్యక్షులు), దాసరి లింబాద్రి, ఆడం చంద్రకాంత్, రాజేంద్ర లకోే (విలేఖరి), ఎల్లారం నారాయణ (ఉపాధ్యక్షులు) గార్లను ఈ చిత్రంలో చూడవచ్చు.



# ఇ'వేమన'పద్యాలు




## మండుటెండలో మంచు బొమ్మలు

ప్రియమైన బావగారికి,

లోగడ మీకు రెండు మూడు వుత్తరాలు రాశాను. అవి మీవరకూ వచ్చాయో లేదో నాకు తెలీదు. మీ నుండి మాత్రం ఏ ఒక్కదానికీ జవాబు రాలేదు. అందుకే డా॥ శ్రీనివాస్‌ని మీదగ్గరకి వెళ్ళి కబురు చెప్పమనీ వీలైతే ఈ వుత్తరం మీ చేతికి అంద జేయమనీ అభ్యర్థించాను. చిన్ననాటి స్నేహితుడు శ్రీనివాస్ ఆ మాత్రం సహాయం చేయగలడన్న నమ్మకం నాకుంది. బంధాలు పెంచుకున్న బంధువులు కంటే స్వేచ్ఛగా తిరిగే స్నేహితులే నయం అన్నివిధాలా అని మీరు అప్పుడప్పుడూ అంటుండేవారు. నాకు బాగా గుర్తుంది.

ఇంతకీ ముఖ్య విషయం ఏమిటంటే పెరటిలో తులసికోటకి అక్క పేరు పెట్టి ఆమెని తేలికగా మర్చిపోలేక వూళ్ళో ఓ చిన్న అనాధశరణాలయం కట్టిద్దామని అందరమీ నిర్ణయించుకున్నాం. పని కూడా ప్రారంభమయ్యింది అప్పుడే. దాని కోసం మిమ్మల్నేదో విరాళం పంపించమని పీడి స్తున్నామని అపోహపడేరు. అలాంటిదేమీ లేదని హామీ యిస్తున్నాను. మీదయ వలన తోడబుట్టిన ఆడ పిల్ల దివ్యస్మృతి కోసం ఆమాత్రం ఖర్చు పెట్టగల స్థోమత యిచ్చాడు భగవంతుడు మా కుటుంబానికి. అందుచేత మీరే మీ కంగారు పడాల్సిన పనిలేదు. అయితే ఈ వుత్తరం ఎందుకు రాస్తున్నట్లు అన్న అనుమానం మీకు రావటం అతిసహజం. కారణం ఏమిటంటే బ్రతికి వున్నా లేకపోయినా భారతి ఎప్పటికీ మా యిల్లాలే మరి. అందుచేత ఆమె బాగోగులు ఎప్పటికప్పుడు మీకు తెలియజేయటం మా ధర్మం అనుకుంటున్నాను. అంతే తప్పించి యిందులో యింకెలాంటి దురుద్దేశం లేదు. అన్యథా భావించవద్దని మనసారా కోరుతున్నాను. అక్క జీవితం అపారమైన అశాంతికి గురై దారుణంగా బలై పోతుంటే యింత దూరంలో వుండి మేము ఏమీ చేయలేకపోయాం. కనీసం యిలాగైనా ఆమె పేరు చిరస్మరణీయం చేస్తే అక్క కోసం ఏదో చేశామన్న తృప్తి కాస్త మిగులుతుంది మాకు. దీనికి మీరు అభ్యంతరం చెప్పరని ఆశిస్తున్నాం. వీలుంటే చిన్న వుత్తరం రాయడానికి ప్రయత్నించండి. ఏది ఏమైనా యిది నా ఆఖరి లేఖ. గత వుత్తరాల్లో ఏవేవో రాసి మిమ్మల్ని విసిగించి వుండొచ్చు. మీ మనసు నొప్పించినా మీకు ఎలాంటి యిబ్బంది కలిగించినా మన్నించ మని వేడుకోటానికి మాత్రం వెనుకాడను నేను. భగవంతుడు మీకు ఆయు రారోగ్య ఐశ్వ ర్యాలతో పాటు సుఖశాంతులు ప్రసాదించాలని కోరుతూ –

పి.ఎస్– ఎందుకైనా మంచిదని ఈ వుత్తరం తెలుగులో రాశాను ఏమీ అనుకోకండి.

శాశ్వతంగా శలవు తీసుకుంటున్నాను.

ఇట్లు

రామభద్రరావు.

ఉత్తరం పూర్తి కాకుండానే ఆయన మనసులో ఎంత వెలితి ఏర్పడింది. చదవటం ముగించి ఏదో తప్పు చేసినట్లు తలదాచుకున్నారు రెండు చేతుల్లో. ఆయన శోకించటంలేదు. శ్రద్ధగా యోచి స్తున్నారు. ఆ క్షణం శంకరరావుగారిలో చెల రేగింది పశ్చాత్తాపమో, ప్రతీకారమో తేల్చి చెప్పటం ఎవరి తరం?

(ఇంకా ఉంది)

పెద్దకథ

# మండుటెండలో మంచుబొమ్మలు

సాయిరమేష్ (రాధ)

(గత సంచిక తరువాయి)

విసురుగా గదిలోకి ఎవరో వచ్చిన చప్పుడు విని వులిక్కిపడి కళ్ళు తెరిచింది విశాలాక్షి వెండీ

'నువ్వా ఎవరో అనుకున్నాను వంటి మీద వలువలు గాలికి వదిలేసి వయ్యారంగా వళ్ళు విరుచుకుంటూ, వయసు పొంగులు ప్రదర్శిస్తూ ప్రక్కమీదనుంచి లేచి విభుడి చెంతకి వచ్చింది

కోపంతో ఎరుపెక్కిన కళ్ళతో నమిలి మ్రింగేసేలా చూస్తున్నారు శంకరరావు

ఈరోజంతా చాలా సిక్‌నెస్‌గా ఫీల్ అయ్యాను డార్లింగ్ అసలు ఏమీ తినలేదు తిందామంటే ఏమైనా సహిస్తే కదా నీరసంగావుంటే రెస్ట్ తీసుకుందామని కాస్సేపు నడుంవాల్చాను కడుపుతో వుంటే యిన్ని కష్టాలు పడాలన్నమాట ఐ హేట్ యిట్ అయినా తప్పలేదు చూశావా నీ కోసం ఎంత త్యాగం చేస్తున్నానో ముద్దు ముద్దుగా మాట్లాడుతూ, మగడి మెడచుట్టూ చేతులువేసి మత్తుగా వాటేసుకుంది వెండి ఆయన పరిస్థితి గుర్తించకుండా

క్షోభిస్తున్న గుండెల్లో క్రోధ జ్వాలలు రగులుతుంటే, పగ ప్రతీకారం హృదయ ద్వారాల మధ్య వత్తిడి చేస్తుంటే, శంకరరావుగారు వుద్వేగంతో వూగిపోతున్నారు

షటప్ అండ్ లిసన్

వెండీ ముఖం వెలవెలబోయింది శంకరరావుగారి నోటి దురుసుతనానికి

వాట్ హేపెండ్ డార్లింగ్ ఆర్ యు ఆల్‌రైట్

దడ దడ లాడుతున్న ఆయన గుండెల మీద సేద తీర్చుకుంటున్న వెండీ కాస్త దూరంగా జరిగింది అయోమయంగా చూస్తూ

గర్భవతి అన్న దయాదాక్షిణ్యాలు లేకుండా యిల్లాలి చేయి విరిచి ఒక్క త్రోపుత్రోశారు వుగ్రరూపంధరించి

ఆ వూపుకి నిలద్రొక్కుకోలేక మంచం మీద తూలిపడింది వెండీ 'మైగాడ్ వాటీజ్ ది మేటర్ విత్ యు హేవ్ యు గాన్ క్రేజీ ఆర్ నాట్ అంది ఆవేశంగా అరుస్తూ

ఎస్ అయామ్ స్వీట్ హార్ట్ నిన్ను కట్టుకున్న ఏ మగాడికైనా మిగిలేది అదొక్కటేనేమో యిన్‌సేనిటీ మేడ్‌నెస్ అఫ్ కోర్స్ అయామ్ క్రేజీ డార్లింగ్ వికృతంగా నవ్వుతూ, వురుములా గర్జిస్తూ మీద మీదకు వచ్చారు శంకరరావు

వెండీ నిలువెల్లా వణుకుతోంది, వూహించని విభుడి విజృంభణకి విస్తుపోయి చూస్తూ

"ప్లీజ్ రావ్ పుత్ యువర్ సెల్ఫ్ టుగెదర్ నేను యిప్పుడు మామూలు మనిషిని కాదన్న సంగతి మర్చిపోయావా డోంట్ బి సిల్లీ అయామ్ కేరీ యంగ్ యువర్ సన్ ప్లీజ్ రిమెంబర్ దట్ '

వెండీ కంఠంలో గూడు కట్టుకున్న దైన్యతకి చలించిపోయారు శంకరరావు

"అయ్‌నో అయ్‌నో పిచ్చిగా వాపోతూ వెనక్కు తగ్గాడు ఆయన నోట్లో ఏదేదో గొణుక్కుంటూ

గుండెల్ని రాపిడి చేస్తున్న రోషానికీ, మనసుని తల్లడిల్ల జేస్తున్న మనోవేదనకీ మధ్య ఆయనలో ఓ భయంకరమైన సమరం జరుగుతూనే వుంది అప్పటికీ

మానవత్వం మాత్రం మనిషికి బానిసై ఎన్నాళ్ళు బ్రతుకుతుంది ఏదో ఒకనాటికి అదీ ఎదురు తిరుగుతుంది

విషం రుచిచూసిన మనసు చేదుని చీత్కరించుకుని తిరుగుబాటు ప్రకటించటంలో తప్పేముంటుంది

శంకరరావుగారిలో చెలరేగుతోన్న సంచలనం అదే అప్పుడు

ఎదలో అలజడి చేస్తున్న ఆలోచనల ప్రభావం ఆయన భౌతికఖాయాన్ని సంపూర్ణంగా స్వాధీనం చేసుకుంది క్షణాల్లో

చిరుచెమటలు ఆయన చెంపల్ని తడిమాయి

నిశితమైన చూపుల్లో నిరాశ, నిస్పృహ నగ్న నాట్యం చేశాయి

చలనేంద్రియాల్లో సారం సన్నగిల్లి కుప్పలా కూలబడిపోయారు శంకరరావు, ఎదురుగా కనిపించిన ముద్దులమగువ డ్రెస్సింగ్ కుర్చీలో

ఎందుకు డార్లింగ్ అంతకోపం నేను చేసిన తప్పేమిటో చెప్పు సంజాయిషీ చెప్పుకుంటాను నా మూలంగా నీ మనసు కష్టపడితే నేనుమాత్రం భరించగలనా ' ఎనలేని లాలిత్యం వలికించింది వెండీ, జాలిగొలిపే చూపుల్లో ప్రేమనింపి

మండుటెండలో మంచు ముక్కలా, ఆయన క్రోధావేశాలు కరగటం ప్రారంభించాయి వగలాడి వేడి నిట్టూర్పులు సోకగానే

సి దిస్ అంటూ చేతిలో కవరు కార్పెట్ మీదకి విసిరారు

లేచి అందుకుని వుత్తరం విప్పింది కుతూహలంగా

వాటీజ్ దిస్ డార్లింగ్ అయ్‌కాంట్ రీడ్ దిస్ ఇదేదో పారిన్ లేంగ్వేజ్‌లా వుంది జోక్ చేస్తున్నావా ఏమిటి కొంపతీసి

అతికీ అతకని అరనవ్వుతో కంగారు కప్పిపుచ్చుకోటానికి ప్రయత్నించింది ఆ సింగారి శ్రీవారి వైపు చిత్రంగా చూస్తూ

నాకు తెలుసు నువ్వు అలా అంటావని ఆయన కంఠంలో కాఠిన్యత వేడి గిన్నెలో వెన్న ముద్దయ్యింది

అయితే దీని వుద్దేశం ఏమిటి విరుచుకు పడింది వెండీ వుత్తరం గాలిలో వూపుతూ ఇల్లాలి సరస సల్లాపాలయితే తట్టుకో గలడేమో కాని, ఆక్షేపణలు అధికార చలాయింపులూ మాత్రం భరించే స్థితిలో లేడు ఆ ఆంధ్రుడు, ఆక్షణంలో

ఏమిటా ఈ వుత్తరం రాసింది ఎవరో తెలుసా నా బ్రదర్ యిన్ లా అంటే భారతి బ్రదర్ అన్నమాట యిప్పుడు అర్థమవుతోందా అసలు విషయం ఏమిటో సహనం సన్నగిల్లి మండి పడ్డారు రావుగారు నిరసనగా

సో వాట్

రెచ్చి పోయారు రావుగారు

'యు బ్లడీ బిచ్ డోంట్ యునో వాట్ యుహేవ్ డన్

ఏమిటట నేను చేసిన పొరపాటు కావాలనే శాంత వహించింది వెండి కళ్ళు మిటకరించి వెటకారంగా నవ్వుతూ

చివ్వున లేచివచ్చి అనాలోచితంగా చేయి విసిరారు శంకరరావు, వుగ్ర రూపం ధరించి చూడామణి చెంప చెళ్ళు మంది

క్షణకాలం బయంకర నిశ్శబ్దం విలయ తాండవం చేసింది వాళ్ళిద్దరి మధ్య

యు బ్లడీ బ్రౌన్ బాస్టర్ డోంట్ యు డేర్ ' టుడు దిస్ టు మి

నెవ్వర్ ఎవ్వర్ ఎగెయిన్ వెండీ తిరిగి చేయెత్తింది విసురుగా ఎరుపెక్కిన కపోలాన్ని రెండో చేత్తో సవరించుకుంటూ

చేష్ట లుడిగారు శంకరరావు తన ముద్దుల యిల్లాలి ప్రతీకార చర్యకి తట్టుకో లేక రుసరుస-

లాడుతూ తన వార్డ్రోబ్ తెరిచి భద్రంగా దాచిన మూడు పుత్తరాలు బయటకు తీసి ఆయన ముఖాన్న వేసి కొట్టింది పౌరుషంగా

అయ్ మస్ట్ హేవ్ నోన్ యు లాంగ్ ఎగో యు ఆర్ ఎ బ్లడీ యిండయన్ రావ్ నీ సెంటిమెంట్లు విన్న తరహా బుష్పలు ఎక్కడికి పోతాయి చెప్పు

నా యవ్వన మంతా దారపోసి ముక్కిపోతున్న నీ జీవితాన్ని సుఖమయం చేద్దామనుకున్నాను ఎందుకో తెలుసా నీలో ఏదో కాస్త మంచితనం, మానవత్వం వుందని బట్ అయామ్ రాంగ్ యు ఆర్ ఎ మీన్ బాస్టర్డ్ అయ్ హేట్ యు లైక్ ఎనీ థింగ్--అవిగో నీ బ్రదర్ యిన్ లా రాసిన వుత్తరాలు చూసుకుని వూరేగుతావో ఏడుస్తూ వాళ్ళని వుద్ధరిస్తావో నువ్వే నిర్ణయించుకో ఈ ముసుకులో గుద్దులాటలు నేనూ భరించ లేను అంటూ విసవిసలాడుతూ వెళ్ళిపోయింది వెండీ, వేనిటీ బేగ్ తీసుకుని ఎక్కడికో ప్రయాణమవుతూ?


చెక్కిన బొమ్మలా నిలబడి పోయారు శంకరరావు యిల్లాలి ఎదురు దెబ్బకి తాళ లేక ఆమె వెళ్ళిన వైపు వెర్రిగాచూస్తూ!



**********

శంకరరావు గారి మనసు ముక్కముక్కలయ్యింది అతకలేనన్ని ఆ ముక్కల్లో దగాపడ్డ ఆ పెద్దమనిషి ఆకారం వికారంగా ప్రతిబింబిస్తుంటే.చెదిరిన మనసు మనో నేత్రాన్ని మూయించి, విషాద గీతికలు వినిపించటంలో వింతేముంటుంది?

భారతి రూపం పదే పదే కళ్ళల్లో కదలాడుతుంటే ఆయన వూహల్లో విపరీత మైన వెలితి . ఏదో తెలియని వైరాగ్యం వాహ్యాళి సలిపాయి



తియ్యని గతంలో తన తొందరపాటు వలన ఓ చుక్క విషం తొణికిపడి జీవితాన్నే చేదెక్కిస్తుంటే ఆయన మాత్రం ఎంతకాలం ఓర్చుకో గలడు ఆ చిత్ర వధని?

తను చిక్కింది ఓ ముళ్ళ వలలో నో లేక తను వేసిన గేలానికి తగిలింది వన్నెలున్న ఓ ముళ్ళచేపో తేల్చుకోలేక తల్లడిల్లి పోయాడు ఆయన

ఎన్నెన్నో సాక్ష్యాధారాలుతో ఒక ప్రక్క నుంచి కట్టుకున్న కోమలాంగి గుట్టు రట్టవుతుంటే ఆ ఆంధ్రుడి అంతరాళంలో అసూయ ఆరని జ్వాలలు రగిలించటం అతి సహజం ఏమో??

శంకరరావుగారు యిప్పుడు అటువంటి అయోమయంలో నే కొట్టు మిట్టాడుతున్నారు ఏం చేయాలో తోచక మానవత్వాన్ని విడనాడి మరో మనిషి మీద పగ సాధించాలో, లేక జరిగిందంతా ఓ పీడకలని మరిచిపోయి మామూలుగా సంసార యానం సాగించాలో నిర్ణయించు కోటానికి ఓ వారం రోజులు శలవు పెట్టి నార్త్ వేల్స్ బయలుదేరి వెళ్ళారు. వెండీకి చెప్పా చెయ్యకుండా

అశాంతిలో ప్రశాంతి వెదుక్కునే మనుషులికి నిర్మలమైన నార్త్‌వేల్స్ పరిసరాలు అత్యంత దోహదం కలిగిస్తాయని ఆయన ఎప్పుడో ఎవరో-చెప్తే విన్నారు

అందుకే తను పోగొట్టు కున్నది వెదుక్కుంటూ రిల్ అనే వూరు చేరి ఆవారం రోజులూ స్వేచ్ఛగా గడిపేశారు. ఓ ఖరీదైన హోటల్లో మకాంపెట్టి.

చుట్టూ వున్న స్వచ్ఛ మైన సెలయేళ్ళ ఒడ్డున, దట్టమైన పరుపులాంటి పచ్చిక బయళ్ళ మధ్యన కొండ శిఖరాల నుంచి, సముద్రతీరం వరకూ సుముఖంగా ప్రతీ రోజూ విహరిస్తూ

ఇంటి ముఖం పట్టేరోజు వచ్చింది ఆఖరికి ఎంతైనా తన భార్య అపురూపసుందరి పైగా వయసులో వున్న దొరసాని, తనా కాస్త నుదురు నెరిసిన పరాయి దేశస్థుడు అలాంటప్పుడు యిల్లాలి తప్పులు పట్టి ఆమెని యింటిలోంచి వెలివేయాలనుకోటం వెర్రి తనమే మరి

రంగులు హంగులు పైన వేసుకుని రోడ్డునపడే ఈ యింగ్లీష్ ఆడవాళ్ళ తీరు తెన్నులు తిరుగుళ్ళూ అన్నీ తెలిసి వుండికూడా వెండీమీద మోజుపడి మెడకి దిగవేసుకున్నాడు ఆ గుది బండిని యిప్పుడు వూపిరాడడంలేదని వాపోటంలో అర్థంలేదు ఆల్‌రైట్ తనని మోసంచేసి వెండీ మరొకడితో తిరుగుతోంది క్షమించరాని తప్పే చేస్తోంది అలా అని మీదపడి చావబాదితే పోయేది తన పరువేగా కట్టుకున్నాక పతిత అయితేనేమి పతివ్రత అయితే-నేమీ ఎవరైనా ఒకటే పేరుకి పెళ్ళాం అందులో

యిలాంటి దేశాలు వచ్చి బ్రతుకుతూ అలాంటి అల్ప విషయాల్లో తలదూర్చి తలక్రిందులవ్వటం శుద్ధ అవివేకం....

ఇదీ ఆయన విజ్ఞాన వివేకాలు ఆయనకి ప్రభోదించిన వేదాంతం.

ఏది ఏమైనా ఆయన వేడి నిట్టూర్పులు చల్లబడ్డాయి. మనసు కుదటపడింది. చెలరేగిన పెనుతుఫాను సద్దుమణిగినట్లు.

పరవళిస్తున్న నార్త్‌వేల్స్ ప్రకృతికి పరవశించో, మూగవేదనకీ మానవత్వానికీ మధ్య రాజీ కుదిరో, ఎందుకో తెలీదు కాని మొత్తానికి మామూలు మనిషిని అయ్యాను అనిపించారు శంకరరావు. మూడు వందల మైళ్ళ రైలు ప్రయాణాన్ని ఓ మూడున్నర గంటల్లో ముగించి నిశ్చలమైన మనసుతో వుల్లాసంగా యిల్లు చేరుకున్నారు ఆయన.

గుమ్మంముందు ఆగివున్న మినీ మెట్రో కారు చూడగానే ఆయన కనుబొమలు ముడిపడ్డాయి.

అనుమానదేవత ఎలుగెత్తి ఎదలో కేకలు వేస్తుంటే ఆయనలో ఏదో తెలియని సంచలనం ఏర్పడింది మళ్ళీ.

తన దగ్గరవున్న స్పేర్ తాళం చెవితో సింహద్వారానికి వేసివున్న సెక్యూరిటీ లాక్‌తీసి నెమ్మదిగా లోపలికి నడిచారు.

నిశ్శబ్దంగా నిర్మానుష్యంగా వున్నాయి క్రింది గదులన్నీ.

చప్పుడు కాకుండా చేతిలో సూట్కేసు మెట్లదగ్గర వదిలి, మెల్లగా మేడ ఎక్కారు అదురుతున్న గుండెల్ని అరచేతిలో పెట్టి పట్టుకున్నట్లు గుప్పిళ్ళు గట్టిగా బిగించి నడుస్తూ.

బెడ్‌రూమ్ లోంచి సన్నగా మాటలు వినిపించటంతో చటుక్కున తలుపుదగ్గరే ఆగిపోయారు రావుగారు.

"డార్లింగ్.. అయామ్ సో హేపీ టుడే." వెండీ గొంతుకలో విలాసం శంకరరావుగారిని వుడికెత్తించింది.

"అయ్ టూ... స్వీట్ హార్ట్.."

ఓ మగకంఠం మన్మదావస్థలో మెలితిరిగింది.

కొన్ని క్షణాలు ముద్దుల వర్షం కుండపోతగా కురిసిన శబ్దం అయ్యింది.

"ఉ.."

"ప్లీజ్.. ఒన్ మోర్.."

"దట్స్ ఎనాఫ్.."

"......."

"అయ్‌సే స్టాప్.." వెండీ మురిపెంపు వినవచ్చింది.

"కమాన్ డార్లింగ్" పట్టువిడవని విటుకాడు ఆమెను వుక్కిరి బిక్కిరి చేస్తున్నాడు యింకా

"ఆ...."

చాటుగా చెవిపెట్టి వింటున్న శంకరరావుగారికి శివమెత్తిపోయింది.

"ఈ కులటనా తను క్షమించాలనుకుంది."

## స్వాగత నివాళి

కవితా నవ వసంత
కమనీయ విపంచిక
నాయెదలో నించెను
నవ్య స్వన మాధురి
క్రొంజివురు పసందులు
కోకిల కూజితములు
సిరి కన్నెల నవ్వులు
వెన్నెల తొలి చిందులు
ప్రసరించెడు ఉగాది
పర్వమిదె యే తెంచెను
సకల ప్రజానీకము
సమ్మోదము చెందెను
కవిగాయక ప్రముఖ
కళాకారుల యెదల
నవనవ చైతన్యము
నాట్య ఫణితి నలరెను
రంగుల హరి విల్లయి
పొంగి ప్రమోద దీప్తి
వసంత లక్ష్మికి ఘన
స్వాగత హారతి నిడె!

- జ్యోతి

## మండుటెండలో మంచుబొమ్మలు

గిరుకున్న వెనక్కు తిరిగి కిచెన్ వైపు వెళ్ళారు కార్పెట్ పరచిన మెట్లమీద దెబ్బతిన్న బెబ్బులిలా పరుగెడ్తూ.

కిచెన్ కప్‌బర్డ్‌లోంచి కార్వింగ్ నైఫ్‌తీసి పట్టుకుని వచ్చినంతవేగంగా మళ్ళీ పైకి చేరుకుని, కాలితో బలంగా తన్నారు పడకగది తలుపు మీద.

భళ్ళున తెరుచుకుంది ఆ వూపుకి గొళ్ళెం విరిగి.

ఎదురుగా వెండీ ప్రియుడి వడిలో తలపెట్టుకుని అర్ధనగ్నంగా పడుకుని అమెరికన్ గ్రేప్స్ ఆరగిస్తోంది. విటుడు వ్రేళ్ళతో గుత్తి ఎత్తిపట్టుకుని విలాసిని నోటికి అందిస్తుంటే సుతారంగా స్వీకరిస్తూ.

పగవట్టిన పాములా బుసలు కొడ్తూ నిలబడ్డ భర్తని చూసి బెంబేలుపడింది వెండీ.

ఎక్కడో పడివున్న వుడుపులకోసం కంగారుగా లేస్తూ.

"యు బ్లడీ రాటెన్ యింగ్లీష్ బాస్టర్డ్స్.... ఇదా నా కళ్ళుకప్పి మీరు చేస్తున్న పాడుపని... యు సన్ ఆఫ్ ఎ బిచ్.. ఎంత ధైర్యంరా నీకు..

నా భార్యని బుట్టలో వేసుకోటమే కాకుండా ఆఖరికి నాయింట్లోనే మకాం పెట్టి యింత ఘోర పాతకానికి తలపెడ్తావా... నువ్వు మాత్రం తీసిపోయావా బ్లడీ బిచ్ నమ్మిస్తి ఎంత మోసం చేశావే...నీ అంతం చూస్తానుండు..." బిగ్గరగా అరుస్తూ వెండీ మీదకు వురికారు శంకరరావు వెర్రిగా. ఆవేశంలో నో అలవాటు లో నో అక్కడక్కడ అచ్చ తెలుగు వుచ్చరిస్తూ.

చేతిలో కత్తి చూసి కెవ్వున అరిచింది.

పీటర్ అడ్డపడి నిలబడ్డాడు శంకరరావు గారిని ఎదిరించటానికి సిద్ధమవుతూ.

"గెట్ అవుట్ ఆఫ్ మై వే..బాస్టర్డ్.." కత్తి ఝళిపిస్తూ క్రూరంగా మీదకు వచ్చారు శంకరరావు.

"డోంట్ బి ఎ ఫూల్ డాక్.. ప్లీజ్..కామ్ డౌన్.. వెయిట్ ఎ మినిట్.. అయ్ విల్ గో నౌ.. ఓ కె... లిసన్ టుమి..అయ్ విల్ నెవ్వర్ ఎవ్వర్ సి హెర్ ఎగెయిన్.. సారీఫర్ ఆల్ దిస్.."

అతి వినయంగా నివేదించు కున్నాడు పీటర్ శంకరరావు గారిని శాంతింప చేయటానికి పిచ్చిగా ప్రయత్నిస్తూ. అయినా వుగ్రరూపం వీడలేదు ఆయన. పళ్ళు పటపటా కొరుకుతూ, వికృతంగా ముఖం పెట్టి. మీది మీదికి వస్తుంటే పీటర్ వెండీ ఒకరి నొకరు గట్టిగా పట్టుకుని వెనక్కు తగ్గారు.

"ఈ ఏడ్పు ముందే ఏడ్వక పోయారా.. స్కౌండ్రల్స్.. ఏమగాడూ భరించలేడు రా యింట్లో ఆడది యింత పాపిష్టి పని చేస్తుంటే..నో...అయ్ విల్ నెవ్వర్ స్పేర్ యు బాస్టర్డ్స్.. మిమ్మల్ని చంపితే గాని నా మనసు శాంతించదురా........."

ఒక్క వూపున ముందుకు వచ్చారు శంకరరావు. కత్తి ఆ దొరగాడి గుండెల్లో దిగవేయాలన్న కోపంతో

పీటర్ తెలివిగా ప్రక్కకు వరిగి కత్తి పోటు తప్పించు కున్నాడు. ఆయన చేయి వెలివేసి పట్టుకుని తృటిలో తెరుకుని నేర్చుకున్న కరాటే విద్య ప్రయోగించాడు ఆ పెద్ద మనిషి మీద

"ఓ మై గాడ్" ఆర్తనాదం చేస్తూ చేతిలో కత్తి జార విడిచారు శంకరరావు.

అవకాశం వదులు కోకుండా ఆయన్ని రెండు చేతులతో పైకెత్తి నేల మీద కుదవేశాడు పీటర్ పౌరుషంగా.

ఆ వూపుకి తట్టుకో లేక తూలి బెడ్ సైడ్ కేబినెట్ మీద పడ్డారు శంకరరావు అమాంతంగా.

నేలకు వరిగిన రావు గారు మళ్ళీ లేవలేదు ఆ దెబ్బతో.

"వాట్ హేపెండ్ టు హిమ్" విస్తుపోయింది వెండి.

పీటర్ పిచ్చిగా చూశాడు ఏం చేయాలో పాలుపోక.

పరుగెత్తి దగ్గరకి వెళ్ళి నాడి పట్టుకుని పరీక్షించింది వెండీ.

"మైగాడ్...వాట్ హేవ్ యు డన్ టు హిమ్.."

శంకరరావు గారి శరీరం చేతికి చల్లగా తగల గానే వెల వెల పోయింది వెండీ ముఖం, కత్తి వాటుకి కూడా నెత్తురు చుక్క చిమ్మనంతగా పాలి పోతూ.

అలా జరుగు తుందని వూహించ లేదేమో నిలు వెల్లా వణికి పోయాడు ఆ ధొరబాబు, నిశ్చేష్టుడై నిలబడి పోయి.

ఎదలో పేరుకున్న ఆవేదన ఆఖరికి రక్త రూపం దాల్చి చిట్లిన శంకరరావు గారి నుదుట నుంచి కరిగి కారుతుంటే చెక్కిన శిల్పాల్లా చేష్టలుడిగి చూస్తుండి పోయింది ఆ తెల్ల జంట, కొన్ని క్షణాలు ఏం చేయాలో తోచక.

"అయ్ కాంట్ ఫీల్ హిజ్ పల్స్..."

వున్నట్టుండి వెండీ కళ్ళల్లో కొత్త కళ తచ్చాడింది.

"ఓ .. లార్డ్ జీసస్.. అయితే నిజంగా చంపేశా నంటావా" పిరికిగా వాపోయాడు పీటర్.

"డోంట్ వర్రీ... నాకో మంచి ఐడియా వచ్చింది... గివ్ మి ఎ హేండ్"

అంది వెండీ చురుకుగా భర్త శరీరం కార్పెట్ మీద నుండి లేపటానికి ప్రయత్నిస్తూ.

"ఏమిటి వెండీ నీ వుద్దేశం.. యిప్పుడు ఏం చేద్దా మనుకుంటున్నావ్".

"చూడు పీటర్ నువ్వు యిలా గాభరా పడి లాభం లేదు.. యిలాంటప్పుడే మనిషికి కాస్త ధైర్యం కావాలి.. అండర్ స్టేండ్... లిసన్ టు మి... అనవసరంగా మనం కాలయాపన చేశామంటే మళ్ళీ యిలాంటి అవకాశం చిక్కదు. అందుచేత నేను చెప్పినట్టు చేయి.. ఓ కె..." కంగారుగా హెచ్చరించింది వెండీ చిరుకోపం ప్రదర్శిస్తూ.

"ఆల్ రైట్... వాటీజ్ ఆన్ యువర్ మైండ్...."

దుడుకుగా దగ్గరకు వచ్చాడు పీటర్.

"హెల్ప్ మి.." శంకరరావు గారి శరీరాన్ని ఎత్తి మోయ లేక వగర్చింది వెండీ.

"వాట్...."

"అయ్ సే కేరీ హిమ్..." అరిచింది అసహనంగా.

కిక్కురు మనకుండా వెండీ మాట పాటించాడు పీటర్, అయోమయంగా అడుగులో అడుగు వేసి ఆ వన్నెల లేడిని అనుసరిస్తూ.

* * *

మెడడుకి తగిలిన విపరీతమైన దెబ్బలతో రావుగారికి పూర్తిగా తెలివి తప్పింది. వెంటనే పెద్దహాస్పిటల్‌లో చేర్చినా, ఎన్నెన్నో బ్రెయిన్ స్కేన్‌లు, ఆల్ట్రాసౌండ్‌ల వంటి అత్యాధునికమైన యంత్రాలు వుపయోగించి తనిఖీలు చేసినా ఆంగ్లేయ వైద్య నిపుణులు మాత్రం ఆయన బుర్రలో పేరుకొన్న రక్తపు గడ్డలమీద దండయాత్ర సాగించి విజయం సాధించలేకపోయారు.

ఆ ఘాతంలోంచి శంకరరావుగారు కోలుకోలేకపోయారు. ఆయన మెదడులో రక్తపునాళాలు అతకలేనంతగా చితికిపోయి మందులు మాకులు యిచ్చి మాన్పించలేని సబ్ ఎరకోనాయిడ్ హెమరేజ్ సృష్టించటంతో ఎవరు చేయగలిగింది ఏమీ లేకపోయింది.

చివరి వూపిరి వదిలి శాశ్వతంగా కనుమూశారు శంకరరావు ఆఖరికి. ఆ ఘోర ప్రమాదం జరిగిన వారానికో??




ఒకరి చావుకి మరొకరు కారణం కాదని నిరూపించుకోవటం ఆంగ్లేయ చట్టానికి అనాదిగా అలవాటే. శంకరరావుగారి విషయంలో కూడా తుచ తప్పకుండా తన కర్తవ్యం నిర్వర్తించింది న్యాయపీఠం. "ఆ పెద్దమనిషి మరణానికి గల కారణం ఏమిటో కనిపెట్టవలసిందిగా" వూరి కరోనర్‌ని ఆదేశిస్తూ.

వెండీ తగు జాగ్రత్త తీసుకుంది, ఓ ప్రజ్ఞావంతుడైన వకీలు వాక్చాతుర్యాన్ని వెయ్యి పౌండ్లు యిచ్చి కొనుగోలు చేసి.

"తల తిరిగో, కాలు జారో వున్న మెట్లన్నీ ఒక్కసారిగా ధిగటానికి ప్రయత్నించటంతో తట్టుకోలేక బోల్తా పడ్డాడు తన మగడు.... దాని ఫలితమే ఈ దారుణమంతా అని వెండీ నేర్పుగా కల్పించి చెప్పిన కట్టు కథని నిజంచేసి నిరూపించాడు లోకానికి ఆ ఇంగ్లీష్ లాయర్.

"డెత్ బై ఏక్సిడెంట్...." అన్న తీర్మానంతో తుది పలుకులు రాసింది కరోనర్స్ కోర్ట్ ఆ తెలుగుబిడ్డ చరిత్రని అంతటితో ముగిస్తూ??

★ ★ ★ ★ ★

పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని వుర్రూతలూగింది వెండీ. కాని దగాపడి దిగాలుపడిపోయింది ఆ దంతపు బొమ్మ అసలు నిజం తెలియగానే? వెండీ విసిరిన వలపులలో చిక్కుకుని తన సర్వస్వం కోల్పోయినా తనకోసం సమస్తం ధారపోసిన తొలి భార్య ఋణం మాత్రం మర్చిపోకుండా తీర్చేసుకున్నాడు ఆయన, అన్న సంగతి ఆఖరికి బయటపడింది. శంకరరావుగారు తన ఆస్తితో భాగంగా తన ముద్దుల యిల్లాలికి ప్రత్యేకంగా రాసిచ్చిన ఓ పదివేల పౌండ్ల చెక్కుని రావుగారి సొంత వకీలు వెండీకి రిజిస్టర్డ్ పోస్ట్‌లో పంపగా?

లంకంత లోగిలితో పాటు తను గడించిన ఆస్తిపాస్తులు, యిన్సూరెన్స్ డబ్బులు అంతా కలిపి ఓ పదిలక్షల పౌండ్లకు పైగా వుంటుందని ముందే గుర్తించి, ఆ సంపాదనంతా భారతీదేవి తరపు వారికీ, తనతో బుట్టువులికీ చెందేటట్లు ఎప్పుడో ఓ పెద్ద వీలునామా రాసిపెట్టి రహస్యంగా దాచి వుంచారు శంకరరావుగారు తన లాయర్‌తో లౌకికంగా లాలూచీపడి!

తన కష్టార్జితం చేరవలసిన చోటుకి చేరుకుంటోదని ఆ చంచలవతికి అంతకుముందే తెలిస్తే తనకంటే ముందు తన ఆస్తిని ఎలా హరించివేయగలదో ఆ అఘాంతకురాలు ఆయనకి బాగా తెలుసు. అందుకే కుక్క కాటుకి చెప్పు దెబ్బే మంచిదన్న సామెతని నిరూపించిపోయారు రావుగారు.

కనీసం పరలోకంలో అయినా పొరపాటున భారతీదేవి ఎదురై నిలదీసి అడిగితే నేరస్థుడిలా నసగాల్సిన పని వుండదేమో ఆయనకి??!

(అయిపోయింది)